# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

30.9.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 103 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









# బతుకమ్మకు గిన్నిస్ అవార్డులు

హైదరాబాద్, సెప్టెంబర్ 29: హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు.






# మోగిన స్థానిక ఎన్నికల నగారా


బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లియర్

- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ
- తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు
- తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని



**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బీసీ రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లకు జీవో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహి స్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు.

మిగతా 2 లో



## మహిషాసుర మర్దిని

'బ్రహ్మ'దేవుడి వరం పొందిన 'మహిషాసూరుడు' | 'త్రిమూర్తుల' శక్తితో అవతరించిన 'దుర్గాదేవి'

05

## పేదలకు రూ.5కే అల్పాహారం

రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం



02



## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం
- కేటీఆర్

03



## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

- ప్రభుత్వంపై బీఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 29: బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా

మిగతా 2 లో



02

## పైరసీతో కోట్లల్లో నష్టాలు

మొదటిసారిగా పైరసీ గ్యాంగ్‌ను పట్టుకున్నాం : సీపీ ఆనంద్



03

## ప్రపంచంలోనే బతుకమ్మకు ప్రత్యేక స్థానం

హరీశ్‌రావు



## ఘర్షణలకు దారి తీసిన ఐలవ్ మహమ్మద్

02

## కేటీఆర్.. చర్చకు సిద్ధమా?


రంగారెడ్డి.. పాలమూరు ప్రాజెక్టుపై మంత్రి జూపల్లి సవాల్

02



## ప్రేమ వ్యవహారంలో దారుణం





యువకుడిని కొట్టి చంపిన యువతి బంధువులు

వివరాలు 2వ పేజీలో

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# ప్రేమ వ్యవహారంలో దారుణం

## యువకుడిని కొట్టి చంపిన యువతి బంధువులు



**జగిత్యాల, సెప్టెంబర్ 29:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లిలో ప్రేమ వ్యవహారం దారుణానికి దారితీసింది. గ్రామానికి చెందిన డ్రైవర్ ఎదురగట్ల సతీష్ (25)ను, అతని ప్రేమ వ్యవహారం నేపథ్యంలో యువతి కుటుంబ సభ్యులు దారుణంగా హతమార్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సతీష్, అదే గ్రామానికి చెందిన ఓ యువతితో కొంతకాలంగా ప్రేమలో ఉన్నాడు. ఈ విషయం తెలిసిన ఆమె బంధువులు పలుమార్లు హెచ్చరించారు. ఆ యువతికి మరో వివాహ సంబంధం చూస్తున్న నేపథ్యంలో, ఈ ప్రేమను కొనసాగించొద్దని సతీష్‌ను వారించారు. అయితే కలత చెందిన సతీష్, ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ యువతి ఫొటో పెట్టి, తాను ప్రేమిస్తున్నానని ప్రకటిస్తూ, ఆమెను ఎవరూ పెళ్లి చేసుకోరాదని సందేశం పోస్ట్ చేశాడు. దీంతో ఆగ్రహానికి గురైన యువతి బంధువులు, శనివారం రాత్రి సతీష్ ఇంటి దగ్గరికి వెళ్లి కర్రలతో దాడి చేశారు. తీవ్ర గాయాల కారణంగా సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. జగిత్యాల గ్రామీణ పోలీసు ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు నిందితులు నథారి వినంజీ, శాంత వినంజీ, జలాల్‌పై హత్య కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించగా, నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# ఘర్షణకు దారి తీసిన ఐలవ్ మహమ్మద్




**ముంబై, సెప్టెంబర్ 29:** ఐ లవ్ మహమ్మద్' వివాదంపై మహారాష్ట్రలోని అహిల్యానగర్‌లో మత ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జి జరిపారు. 30 మందిని అరెస్టు చేశారు. అహిల్యానగర్ సిటీలోని మలివాడ ప్రాంతంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు 'ఐ లవ్ మహమ్మద్' రంగోలిని ఏర్పాటు చేశారు. దీంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహిస్తూ ఒక వర్గానికి చెందిన వందలాది మంది సిటీలోని కొత్వాలి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనలకు దిగారు. దీంతో పోలీసులు అప్రమత్తమై వదంతులు నమ్మరాదని ప్రజలను కోరారు. కాగా, రంగోలి వేసిన వ్యక్తులను స్థానిక పోలీసులు గుర్తించారు. ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఒకరు పోలీసు కస్టడీలో ఉన్నారు. రంగోలి వివాదంతో రోడ్లపైకి వచ్చిన పలువురిని అదుపు చేసేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అహిల్యానగర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశామని, ప్రజలు వదంతులు నమ్మరాదని పోలీసులు కోరారు.

# పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు

## మొదటిసారిగా పైరసీ గ్యాంగ్‌ను పట్టుకున్నాం : సీపీ ఆనంద్



**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృథా అవుతోందని.. ఈ పరిశ్రమ బాగా ప్రభావానికి గురవుతోందని హైదరాబాద్ సీపీసీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. పైరసీపై తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. నాలుగు నెలలు కష్టపడి దర్యాప్తు చేశామని గుర్తుచేశారు. దేశంలో మొదటి సారి పైరసీ చేస్తున్న ఓ గ్యాంగ్‌ను పట్టుకున్నామని వెల్లడించారు. 2023లో భారత దేశంలోని చిత్ర పరిశ్రమ రూ. 22,400 కోట్లు పైరసీతో నష్టపోయిందని చెప్పుకొచ్చారు సీపీ సీవీ ఆనంద్. 2024లో తెలుగు చిత్ర పరిశ్రమ రూ. 3700 కోట్లు నష్టపోయిందని తెలిపారు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. పైరసీ మూవీస్ వల్ల ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు కూడా ప్రేక్షకులు అలవాటు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓ వెబ్‌సైట్, టెలిగ్రామ్ ద్వారా పైరసీ మూవీలు స్ట్రీమింగ్ చేస్తున్నారని వివరించారు. సర్వర్స్ హ్యాకింగ్‌తో పాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్ గేమింగ్ యాప్స్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు సీపీ సీవీ ఆనంద్. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ మూవీల ద్వారా వారి యాప్‌లను ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. తమిళ్ బ్లాస్టర్స్, ఫైవ్ మూవీ రూల్స్, తమిళ్ మూవీ వెబ్‌సైట్ లలో పైరసీ సినిమాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్ కుమార్ అత్తాపూర్‌లోని మంత్ర మాల్ థియేటర్‌లో సినిమా కాపీ చేశాడు. ఫిర్యాదు అనంతరం 44 మంది అనుమానితులను విచారించిన తర్వాత అసలు నిందితుడు జానా కిరణ్ కుమార్‌గా తేలింది. చాలా సినిమాలని అత్తాపూర్‌లోని మంత్ర థియేటర్‌లో మొబైల్‌తో రికార్డ్ చేసి సిరిల్ అనే వ్యక్తికి అందచేశారు. నలబై మూవీలు థియేటర్‌లో కాపీ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లను బిట్ కాయిన్స్ రూపంలో కిరణ్ కుమార్ తీసుకుంటున్నాడు. అనంతరం క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ ఫ్లాట్ ఫాంని ఉపయోగించి ఇండియన్ కరెన్సీలోకి మార్చుకుంటున్నారు. సినిమా పైరసీ చేయడానికి అనువైన సీటు చూసుకుని.. టికెట్ బుక్ చేసుకుని హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో రికార్డ్ చేస్తారు. స్క్రీన్ ఆఫ్ ఉన్నా కెమెరాల్లో వీడియో రికార్డ్ చేసే యాప్ ద్వారా అనుమానం రాకుండా ఇదంతా చేస్తున్నారు. అలాగే, బీహార్‌కు చెందిన అర్సలన్ అహ్మద్ కూడా హిందీ భోజ్‌పురి సినిమాలు రికార్డ్ చేసి సిరిల్‌కు పంపుతాడు' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి



గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత

| | | |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ | : | అక్టోబర్ 9 |
| స్వీకరణకు చివరి తేదీ | : | అక్టోబర్ 11 |
| పరిశీలన | : | అక్టోబర్ 12 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబర్ 15 |
| ఎన్నికల తేదీ | : | అక్టోబర్ 23 |
| ఓట్ల లెక్కింపు | : | నవంబర్ 11 |

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత

| | | |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ | : | అక్టోబర్ 13 |
| స్వీకరణకు చివరి తేదీ | : | అక్టోబర్ 15 |
| పరిశీలన | : | అక్టోబర్ 16 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబర్ 19 |
| ఎన్నికల తేదీ | : | అక్టోబర్ 27 |
| ఓట్ల లెక్కింపు | : | నవంబర్ 11 |

### గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత

| | | |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ | : | అక్టోబర్ 17 |
| స్వీకరణకు చివరి తేదీ | : | అక్టోబర్ 19 |
| పరిశీలన | : | అక్టోబర్ 20 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబర్ 23 |
| ఎన్నికల తేదీ, ఫలితాలు | : | అక్టోబర్ 31 |

### గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత

| | | |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ | : | అక్టోబర్ 21 |
| చివరి తేదీ | : | అక్టోబర్ 23 |
| పరిశీలన | : | అక్టోబర్ 24 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబర్ 27 |
| ఎన్నికల తేదీ, ఫలితాలు | : | నవంబర్ 4 |

### గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత

| | | |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ | : | అక్టోబర్ 25 |
| చివరి తేదీ | : | అక్టోబర్ 27 |
| పరిశీలన | : | అక్టోబర్ 28 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబర్ 31 |
| ఎన్నికల తేదీ, ఫలితాలు | : | నవంబర్ 8 |

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో



కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

# ప్రజలకు కేసీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబర్29 :** సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేక ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పూల పండుగను మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొని, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని చెప్పారు. కష్టాలన్నీ తొలగి, ప్రతి ఇల్లూ సుఖసంతోషాలతో నిండేలా, ప్రకృతిమాత బతుకమ్మ దీవెనలు అందించాలని కేసీఆర్ ప్రార్థించారు.



# రంగారెడ్డి..పాలమూరు ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా? : జూపల్లి



**హైదరాబాద్, సెప్టెంబర్29 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపై కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ అయినా హరీష్ రావు అయిన చర్చకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తా అని అన్నారు. లేదంటే మీరు రాజీనామా చేస్తారా.. అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదో అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఏం మాట్లాడానో పూర్తి వీడియో చూస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ చర్చకు వస్తే.. పూర్తి వీడియో చూపిస్తా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు రూ.8 లక్షల కోట్లు బాకీ ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పులి పంజా విసిరితే బీఆర్ఎస్ గద్దె దిగిందని మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు.

# పేదలకు రూ.5కే అల్పాహారం

## రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** హైదరాబాద్‌లోని పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరా క్యాంటీన్' పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం అందించనున్నారు. మోతీనగర్, మింట్ కాంపౌండ్ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కూడా పాల్గొన్నారు. ఈ పథకం కింద ఒక్కో అల్పాహారంపై జీహెచ్ఎంసీ రూ. 14, మధ్యాహ్న భోజనంపై రూ. 24.83 భరించనుంది. దీని వల్ల ఒక్కో వ్యక్తిపై నెలకు సుమారు రూ. 3,000 ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అల్పాహారం కోసం 'హరే రామ, హరే కృష్ణ' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సాధారణంగా రూ. 19 ఖర్చయ్యే టిఫిన్‌ను కేవలం రూ. 5కే, అలాగే రూ. 30 ఖర్చయ్యే భోజనాన్ని రూ. 5కే అందిస్తున్నారు. ఈ



సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మొదటగా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా.. గత 10 సంవత్సరాలుగా లేని రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించిందని, అలాగే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత కోసం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు సోలార్ ఎ÷-లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల యజమానులుగా చేసే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యుల సంఖ్యను 16 నుంచి 65 వరకు మార్చి, సున్నా వడ్డీకే రుణాలు ఇస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా.. హైదరాబాద్‌లో పనిచేసే వారికి అక్కడే ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని.. కొల్లూరులో ఇళ్లు నిర్మించి ఇవ్వడం వల్ల ఉపయోగం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ.. ఇందిరా క్యాంటీన్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 30 సెప్టెంబర్ 2025 కరీంనగర్




# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబం 29:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

## రేవంత్ భరతంపట్టే బ్రహ్మాస్త్రం బాకీకార్డు

**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు.

# రాష్ట్రంలో ఫుల్‌గా రియల్‌ఎస్టేట్ దందా

- రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్
- తెలంగాణ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు : జగదీశ్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** సీఎం రేవంత్‌రెడ్డికి రియల్‌ఎస్టేట్ దందా తప్పిదే ఇంకేం తెలియదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా ఫుల్‌గా నడుస్తున్నదని ఆరోపించారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్ మెట్రో నుంచి తప్పించారని, తద్వారా రూ.వెయ్యి కోట్లు లాభం పొందాడన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోకు ఉన్న రూ.35వేల కోట్ల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ ప్రజలను మోసం చేసి తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంటేనే ప్రకలకు ఒక జోక్ అయిందని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న జనాభాకు ఇంకో 50 ఏండ్లకు సరిపోయే పద్ధతుల్లో మెట్రోను మూడు ఫేజ్‌ల్లో విస్తరించాలని కేసీఆర్ ఆనాడు చెప్పారని గుర్తుచేశారు. ఫ్యూచర్ లేని సిటీ ఫ్యూచర్ సిటీ అన్నారు. జనమే లేని చోట, ఇండ్లు లేని చోట, జనావాసాలు లేని చోట ఫోర్త్ సిటీకి రోడ్లు వేస్తా, మెట్రో తీసుకోపోతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని మండిపడ్డారు. గురుశిష్యులు ఇద్దరు కలిసి ఒకే రైలులో అమరావతికి వెళ్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క తట్టెడు మట్టి కూడా వేయలేదు. ఇల్లు లేని దగ్గర రోడ్లు వేయడం రేవంత్ మూర?త్వమే అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి అని ప్రజలు నమ్మడం లేదని, ఈ ప్రభుత్వంపై విశ్వాసం లేదన్నారు.వీళ్ళు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మైక్ ముందు ట్రిపుల్ ఆర్ రోడ్డు వెంటనే పూర్తి చేస్తామని అంటాడు.. బాధితులు వెళ్తే అది ఇప్పట్లో అవ్వదు వెళ్లిపోండి అని అంటాడు. సినిమాలకు ముందు రోజు టికెట్ రేట్లు పెంచితే, తనకు తెలియకుండా పెంచారు అని అంటాడని విమర్శించారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు లిక్కర్ బ్రాండ్లను తనకు తెలియకుండా మార్చారని, నోటిఫికేషన్లు ఇచ్చారని అంటాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుద్యోగులకు ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసింది అంటాడు.. మళ్ళీ పొద్దుగాల రేవంత్ రెడ్డికి, నాకు మధ్య గ్యాప్ ఏమి లేదని అంటాడని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ ప్రభుత్వంలో కమిషన్ల దందా నడుస్తుంది.. పొల్యూషన్ చేస్తున్న కంపెనీలను తగలబెడుతా అని అంటాడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నా నియోజకవర్గంలో వరదలు వచ్చాయి, మా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశాడు. ప్రపంచ బ్యాంకు కేంద్రం అనుమతి లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికే అప్పు ఇవ్వదు, ఆయన తన నియోజకవర్గానికి అప్పు ఇవ్వాలని లేఖ రాశాడు. చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసలు రిజర్వేషన్లే సరిగ్గా చేయలేదని చీఫ్ సెక్రటరీకి లేఖ రాశాడు. అసలు ఈ ప్రభుత్వంలో ఏం నడుస్తుందని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

# తన స్టాప్ వచ్చేసింది.. ప్రయాణం కొనసాగుతుంది

- చివరి రోజు బస్‌లో ప్రయాణం.. సజ్జన్నార్ ఆసక్తికర ట్వీట్



**హైదరాబాద్,సెప్టెంబర్ 29 :** తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ కావడంపై వీసీ సజ్జనార్ భావోద్వేగానికి లోనవుతూ తన 'ఎక్స్' ఖాతాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన స్టాప్ వచ్చేసిందని.. బస్సు దిగి కొత్త మార్గం వైపు అడుగులేసే సమయం వచ్చిందని ఆయన పోస్ట్ చేశారు. ప్రయాణాలు ముగుస్తుంటాయని, ప్రయాణికులు దిగిపోతుంటారని.. కానీ రోడ్డు మాత్రం ఎప్పటికీ అలానే ముందుకు సాగుతుందని సజ్జనార్ ట్వీట్ చేశారు. బస్ పార్క్ చేసి.. సరికొత్త సవాల్ వైపు దూసుకెళ్లాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీకి లైఫ్ లైన్ అయిన ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థతో, ఉద్యోగులతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అన్నారు. నాలుగేళ్ల పాటు ఎండీగా పని చేశానని.. ఈ సమయంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆర్టీసీ ఎండీ నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీ అవుతున్న క్రమంలో.. ఆర్టీసీ అధికారులు బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవన్‌లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేశానని సజ్జనర్ అన్నారు. ఉద్యోగులపై దాడులు జరిగినప్పుడు, కఠినంగా వ్యవహరించమని పేర్కొన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన ఓ యాడ్‌లో ఆర్టీసీ సంస్థను ప్రతిష్టను దిగజారిన విషయంలో లీగల్ నోటీసులు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్ళ సమయంలో ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించిన ఉద్యోగులకు సజ్జనర్ ధన్యవాదాలు తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీ ఎండీగా తన చివరి రోజున వీసీ సజ్జనార్ ప్రజా రవాణాపై తన అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికుడిలా లక్డీకాపుల్ – టెలిఫోన్ భవన్ బస్టాండ్ నుంచి బస్‌భవన్ వరకు బస్సులో ప్రయాణించారు. యూపీఐ పేమెంట్ చేసి కండక్టర్ వద్ద సొంత ఖర్చుతో టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో ముచ్చటించారు. వీసీ సజ్జనార్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీపై వెళుతున్న సంగతి తెలిసిందే.

## స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం : రాంచందర్‌రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 29: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## ప్రపంచంలోనే బతుకమ్మకు ప్రత్యేక స్థానం : హరీశ్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన పండగ.. బతుకమ్మ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొండపాక మండలం మర్పడ్గ శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ సంతాన మల్లిఖార్జునస్వామివారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతోపాటు.. ప్రత్యేక రాష్ట్ర సాధనతో ఈ పండుగలు విశ్వ విఖ్యాతమయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైందో.. నాటి నుంచి ఈ బతుకమ్మకు చాలా గొప్ప గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మని రాష్ట్ర పండుగగా జరుపుకున్నామన్నారు. ఏ దేశంలో ఉన్నా.. ఎక్కడున్నా తెలంగాణ వాళ్ళు చాలా గొప్పగా ఈ బతుకమ్మ పండగను జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగ వెనుక సైన్స్ కూడా ఉందన్నారు. కొత్తగా వచ్చిన వర్షపు నీటిలో కీటకాలు ఉంటాయని.. వాటిని శుభ్రం చేయటం కోసం తంగేడు, గునుగు పువ్వులను నీటిలో వేస్తారన్నారు. దీని వల్ల నీరు పరిశుభ్రమవుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాను ప్రార్థించానన్నారు. ఈ రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు.

## సొంతూళ్లకు జనం ప్రయాణం

**కిటకిటలాడిని జూబ్లీ బస్ స్టాండ్**



**హైదరాబాద్,సెప్టెంబర్29 :** దసరా పండగకు స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో జూబ్లీ బస్టాండ్ జేబీఎస్ కిటకిటలాడుతోంది. నగరవాసులు కుటుంబ సమేతంగా పల్లెలకు బయలుదేరి వెళ్తున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్, సికింద్రాబాద్, రైల్వే స్టేషన్లలోనూ ప్రయాణికుల రద్దీ నెలకొంది. పండగ నేపథ్యంలో మరికొన్ని రోజులు ఈ రద్దీ కొనసాగే పరిస్థితులున్నాయి. మరోవైపు ప్రైవేటు, సొంత వాహనాల్లోనూ పెద్దఎత్తున గ్రామాలకు వెళుతున్నారు. దీంతో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. పలు ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులను నడుపుతున్నారు. దీంతో నగరంలో ఆయా ప్రాంతాలకు చేరుకునేందకు ప్రజలు నానా హైరానా పడ్డారు.

## మంద కృష్ణ మాదిగ పరామర్శ



**ఉప్పల్, సెప్టెంబర్ 29:** కొన్ని రోజులుగా సైనస్ తో బాధపడుతూ కోఠి ఈఎన్టీ హాస్పిటల్‌లో శస్త్ర చికిత్స చేయించుకున్న ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ సోమవారం పరామర్శించారు. వారితోపాటు జాతీయ నాయకులు మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ జాతీయ నాయకుడు కేశపాగ రామచందర్ మాదిగ, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి కొరపాక అంజి మాదిగ తదితరులు ఉన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# ఢిల్లీ బీజేపీకి కొత్త కార్యాలయం

● ప్రారంభించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29:** బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజీపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అదె కుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు మీటర్ల ప్లాట్‌లో 5 అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో-ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఎలోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఎలోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

## సంపాదకీయం



# ఆపరేషన్ ఆసియా కప్ అదరహో!

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన్గ ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# కాశ్మీర్, లద్దాఖ్‌లకు కేంద్రం ద్రోహం

## రాష్ట్ర హోదా హామీని విస్మరించారు

## మండిపడ్డ కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా




**శ్రీనగర్,సెప్టెంబర్ 29 :** జమ్ముకాశ్మీర్, లడఖ్ రాష్ట్ర హోదాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్రాన్ని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. రాష్ట్ర హోదాను పునరుద్ధరించడంలో జాప్యం చేయడం ద్వారా అవిశ్వాసాన్ని పెంచడం ద్వారా జమ్ముకాశ్మీర్, లడఖ్ రెండింటికీ ద్రోహం చేసిందని అన్నారు. కేంద్రం తన సొంత రోడ్‌మ్యాప్‌ను అనుసరించడంలో విఫలమైందని, 'అసాధ్యమైన' హామీలతో రెండు రాష్ట్రాలను తప్పుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లడఖ్ కౌన్సిల్ ఎన్నికల సమయంలో లడఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేర్చుతామని హామీ ఇచ్చిందని అన్నారు. అయితే అది అసాధ్యం అని అందరికీ తెలుసు. ఒకవైపు చైనాతో, మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దులను కలిగి ఉన్న ప్రాంతానికి గణనీమైన రక్షణ అవసరమని అన్నారు. ఎన్నికల కోసం తప్పుడు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. లడఖ్ నేతల పట్ల, ముఖ్యంగా వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ పట్ల కేంద్రం భిన్నమైన వైఖరి ప్రదర్శించడాన్ని కూడా విమర్శించారు. గతంలో ప్రధానిని పర్యావరణ యోధుడిగా కొనియాడారని, 2019లో కేంద్రపాలిత ప్రాంతం(యుటి) హోదా కల్పించి, అక్కడి ప్రజల కలలను నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపినపుడు ఎవరూ తప్పుపట్టలేదని అన్నారు. అటువంటి పెద్దమనిషికి అకస్మాత్తుగా ఈరోజు పాకిస్తాన్‌తో సంబంధాన్ని గుర్తించామని చెప్పారని ఇప్పుటికిప్పుడు గుర్తించారని కేంద్రాన్ని నిలదీశారు. మొదట డీలిమిటేషన్, తర్వాత ఎన్నికలు, చివరకు రాష్ట్రహోదా కల్పిస్తామని, ఇది మూడు దశల పక్రియ అని మొదట్లో చెప్పారని అన్నారు. డీలిమిటేషన్, ఎన్నికలు రెండూ కూడా పూర్తయ్యాయని, కానీ రాష్ట్ర హోదా హామీ ఎందుకు నిలిచిపోయిందని ప్రశ్నించారు.

# మాజీ ప్రధానిపై ప్రయాణ ఆంక్షలు

## నేపాల్ ప్రభుత్వం కీలక ఆదేశాలు

**ఖాట్మాండు,సెప్టెంబర్ 29:** నేపాల్ మాజీ ప్రధాని కె.పి.శర్మ ఓలిపై నేపాల్ ప్రభుత్వం ప్రయాణ ఆంక్షలు విధించింది. ఓలితో పాటు మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్, జాతీయ భద్రతా సంస్థ మాజీ హెడ్ హుతారాజ్ థాపా మరియు మరో ఇద్దరు సీనియర్ అధికారులపై కూడా ప్రయాణ నిషేధం విధించినట్లు అంతర్గత మంత్రి సోమవారం తెలిపారు. హింసాత్మక ఘటనలపై తాత్కాలిక ప్రధాని సుశీల్ కర్కి నియమించిన విచారణ కమిషన్ ఆదివారం ఈ పరిమితులను సిఫారసు చేసింది. అయితే నిషేధం ఇప్పటికే అమలులో ఉందని సోమవారం హోంమంత్రి ఓమ్రకాష్ ఆర్యల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఐదుగురు వ్యక్తులు నేపాల్ వీడాలంటే వారు అనుమతి తీసుకోవాలని, ఏ సమయంలోనైనా విచారణకు హాజరు కావాల్సిందేనని కమిషన్ సభ్యుడు బిగ్యన్ రాజ్ శర్మ తెలిపారు. ఆటోమొబైల్, హోటల్ మరియు రిటైల్ ఇండిస్ట్రీస్ సహా ప్రైవేట్ రంగానికి 600 మిలియన్ డాలర్ల నష్టం ఏర్పడినట్లు నేపాల్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ఎన్‌సిసిఐ) తెలిపింది. సోషల్‌మీడియా ఖాతాలపై విధించిన నిషేధం, ఆర్థిక సంక్షోభం, అవినీతికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 8న జెన్‌జెడ్ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో రెండు రోజుల్లో సుమారు 73మంది మరణించారు. పార్లమెంట్, ప్రభుత్వ భవనాలు దగ్ధమయ్యాయి. దీంతో నేపాల్ ప్రధాని కె.పి. శర్మఓలి రాజీనామా చేశారు.



# ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వండి

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహారా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్29 :** సహారా గ్రూప్ కంపెనీల కంపెనీ పాలసీ మేకర్స్ ఈ గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మహారాష్ట్రలోని అంబీ వ్యాలీ, లక్నోలోని షహారా సిటీతో సహా వివిధ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించడానికి అనుమతి కోరుతూ సహారా ఇండియా కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 14న విచారణ జరిగే అవకాశం ఉన్నది. న్యాయవాది గౌతమ్ అవస్థి దాఖలు ఈ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 6 నాటి టర్మ్ షీట్‌లో పేర్కొన్న నిబంధనలు, షరతులపై గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది సహరా గ్రూప్. పెండింగ్‌లో ఉన్న సహారా గ్రూప్ కేసుల్లో దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తులో కోర్టు ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ ఆదేశాలకు అనుగుణంగా.. అనుమతి పొందిన తర్వాత ఎస్ఐసీసీఎల్, సహారా గ్రూప్ కొన్ని చరాస్తులు, స్థిరాస్తుల అమ్మకాలను చాలా కష్టంతో చేయగలిగాయని తెలిపింది. ఈ నిధులను సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేశారు. మొత్తం రూ.24,030 కోట్ల ప్రిన్సిపల్ మొత్తంలో సహారా గ్రూప్ తన చరాస్తులు, స్థిర ఆస్తుల అమ్మకం, లిక్విడేషన్ ద్వారా సుమారు రూ.16వేల కోట్లు సేకరించి, సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసింది అని తెలిపింది. ఎస్టేట్ బ్రోకరేజ్ కంపెనీల సేవలను ఉపయోగించినప్పటికీ సహారా గ్రూప్ ఆస్తులను లిక్విడేట్ చేయడం, విక్రయించడంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అసమర్థతను ఎత్తి చూపుతూ.. సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని చాలా కష్టంతో, దరఖాస్తుదారు, సహారా గ్రూప్ ప్రయత్నాల ద్వారా జమ చేశామని ఎస్ఐసీసీఎల్ తెలిపింది. నవంబర్ 2023లో సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణం తర్వాత.. గ్రూప్ తన ఏకైక నిర్ణయాధికారిని కోల్పోయిందని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. ఆయన తన జీవితకాలంలో గ్రూప్ తరఫున అన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు సహారా గ్రూప్ రోజువారీ వ్యాపార కార్యకలాపాలు, నిర్వహణలో పాల్గొనలేదని.. అయితే పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడాలనే కుటుంబ సభ్యుల కోరికను దృష్టిలో ఉంచుకుని సహారా గ్రూప్ ఆస్తులను సాధ్యమైనంత ఎక్కువ ధరకు విక్రయించాలని.. ఈ కోర్టు జారీ చేసిన ఆదేశాలను పాటించాలని, సహారా గ్రూప్ బాధ్యతలను తీర్చాలని, ప్రస్తుత ధిక్కార చర్యలను ముగించాలని నిర్ణయించినట్లుగా పిటిషన్‌లో పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా సహారా గ్రూప్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఐసీసీఎల్ తెలిపింది.ఎస్ఐసీసీఎల్ ప్రకారం.. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, ఆచరణీయమైన ఆఫర్లు లేకపోవడం, అనేక పెండింగ్ వ్యాజ్యాల కారణంగా ఈ ప్రయత్నాలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వలేదని.. ఇది సమష్టిగా కొనుగోలుదారుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, ఆస్తుల మార్కెట్ సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేసిందని తెలిపింది. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు, సహారా గ్రూప్, ఇతర సీనియర్ అధికారులపై బహుళ దర్యాప్తు సంస్థలు విచారణలు ప్రారంభించడం ద్వారా ప్రయత్నాలు మరింత క్లిష్టంగా మారాయని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. తాము పేర్కొన్నవన్నీ సమాంతర, సమన్వయం లేని చర్యలు పెట్టుబడిదారులు, డిపాజిటర్ల మనసులో గందరగోళం, విరుద్ధమైన కథనాలు, అవసరమైన అనుమానాలను సృష్టించడమే కాకుండా సహారా గ్రూప్ తన ఆస్తులను డబ్బు ఆర్జించడానికి, కోర్టు ఆదేశాలను పాటించడానికి చేస్తున్న ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయని పిటిషన్‌లో వెల్లడించింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
30 సెప్టెంబర్ 2025
కరీంనగర్







# మహిషాసుర మర్ధిని

## 'బ్రహ్మ'దేవుడి వరం పొందిన 'మహిషాసూరుడు'



### 'త్రిమూర్తుల' శక్తితో అవతరించిన 'దుర్గాదేవి'

### 9 పగల్లు.. 9 రాత్రుల్లు.. మహిషాసురునితో యుద్ధం

మహిషాసురుడిని సంహరించడానికి దుర్గాదేవి తొమ్మిది పగల్లు, తొమ్మిది రాత్రులు అలుపెరగని యుద్ధం చేసిందన్న విషయం మనకు తెలిసిందే.! అందుకే ఆ రోజులను మనం నవరాత్రులుగా కొలుస్తాం. పదో రోజున ఆమె విజయం సాధించగా, ఆ శుభదినాన్ని 'దసరా'గా పండుగ చేసుకుంటాం. అయితే, ఇంతటి మహాశక్తిని ఎదుర్కొనేంతటి సామర్థ్యం మహిషాసురుడికి ఎలా వచ్చింది.? అసలు 'మహిషాసురుడు' ఎవరు.? లోకాలను గడగడలాడించిన ఆ రాక్షసుడిని మట్టుబెట్టడానికి 'దుర్గమ్మ'ను దేవతలు ఎందుకు సృష్టించాల్సి వచ్చింది.? శక్తికి, అహంకారానికి మధ్య జరిగిన ఆ ఉగ్ర సంగ్రామం వెనుక ఉన్న కథా నేపథ్యాన్ని 'నేటి సాక్షి' పాఠకుల కోసం..!

**- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):**

### దైవానుగ్రహం కోసం అసురుల తపస్సు



సత్యయుగంలో 'రంబుడు-కరంబుడు' అనే అన్నదమ్ములు ఉండేవారు. వారు పాతాళ లోకాన్ని పాలించేవారు. వారికి సంతానం లేకపోవడంతో దైవానుగ్రహం కోసం తపస్సు చేశారు. 'రంబుడు' చుట్టూ అగ్నిని నింపి, దాని మధ్యలో కూర్చొని తపస్సు చేశాడు. 'కరంబుడు' వరుణ దేవుడిని మెప్పించడానికి శరీరాన్ని నదిలో ఉంచి, తలను మాత్రమే బయటకు ఉంచి తపస్సు చేశాడు. ఈ రాక్షసుల కఠోర దీక్షను చూసి.. వీరికి వరం లభిస్తే ఇంద్రలోకానికి ముప్పు తప్పదని ఇంద్రుడు గ్రహిస్తాడు.

### అగ్నిదేవుడి వరం

ఒకవేళ దేవుళ్లు ఈ రాక్షసులకు వరం ఇస్తే తన లోకాన్ని వాళ్లు సొంతం చేసుకుంటారన్న భయంతో ఇంద్రుడు, 'కరంబు'ను చంపేస్తాడు. తన సహోదరుడ్ని సంహరించారన్న విషయం తెలుసుకున్న 'రంబుడు' ఆత్మహత్యకు యత్నించాడు. అప్పుడు అగ్ని దేవుడు ప్రత్యక్షమై రంబుడిని వరం కోరుకోమని చెబుతాడు. రంబుడు 'దేవతలను భయపెట్టి, ముల్లోకాలను పాలించే శక్తిమంతుడైన కుమారుడు నాకు కావాలి' అని కోరతాడు. అగ్నిదేవుడు 'తథాస్తు' చెప్పి, నీ కోరిక ఓ 'మహిషి' అనే ఓ 'గేదె రూపం' కలిగిన రాక్షసితో కలయిక ద్వారా నెరవేరుతుందని అంటాడు.

### మహిషాసురుడి జననం

రంబుడు రాక్షసి మహిషిని వివాహమాడగా, వారి బంధాన్ని అంగీకరించని కుటుంబసభ్యులు రంబుడిని చంపేస్తారు. కళ్ల ముందే భర్త మరణాన్ని చూసిన 'గర్భవతి-మహిషి' పతి ప్రేమకు నిదర్శనంగా రంబుడి చితి మంటల్లో దూకుతుంది. దీంతో చితి మంటలు ఉగ్రంగా కాలుతూ ఉంటాయి. అంతలోనే ఆ జ్వాలలు నీలి రంగులోకి మారుతాయి. అగ్ని దేవుడు ప్రసాదించిన వరం కారణంగా ఆ మంటల నుంచి ఓ కాలు, చేతులు మెల్లిగా బయటకు వస్తాయి. చివరగా లోకాలను గడగడలాడించే శక్తితో, అత్యంత భయంకరమైన రూపంలో 'మహిషాసురుడు' బయటకు వస్తాడు.

### మహిషాసురుడి తపస్సు - బ్రహ్మ దేవుడి వరం

చితి నుంచి ఉద్భవించిన మహిషాసురుడు ఉగ్ర రూపం దాల్చి 'దేవతల చావు నా చేతుల్లోనే రాసిపెట్టి ఉంది!' అని గట్టిగా అరుస్తాడు. అతని గంభీర హాసానికి లోకాలు వణికిపోతాయి. కొంత సమయానికి ఆ మంటలు ఎర్రని రక్తంలా మారి, వాటి నుంచి మరో శక్తిమంతమైన అసురుడు- 'రక్తబీజుడు' జన్మిస్తాడు. అతణ్ని పాతాళానికి వెళ్లమని కోరిన మహిషాసురుడు మరింత శక్తిని సంపాదించడానికి హిమాలయాలకు వెళ్తాడు. అక్కడ ఒకే కాలిపై నిలబడి, గాలివానలు, తుఫానులు, మెరుపులు వంటి బ్రహ్మదేవుని ఆటంకాలను ఎదుర్కొని ఘోర తపస్సు చేస్తాడు. చివరకు బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై వరం కోరుకోమనగా మహిషాసురుడు 'అమరత్వం' అడుగుతాడు. అది అసాధ్యమని బ్రహ్మ చెప్పగా కొంత ఆలోచించి 'నన్ను ఏ పురుషుడూ చంపకూడదు' అని కోరాడు. 'అంటే, స్త్రీ చేతిలో మరణానికి భయపడవా.?' అని బ్రహ్మ ప్రశ్నిస్తాడు. అప్పుడు మహిషాసురుడు నవ్వుతూ 'బలంగా ఉండే పురుషులే నన్నేం చేయలేనిది, బలహీనమైన ఆడది నన్నేం చేయగలదు.?' అని అహంకారంతో నవ్వుతాడు. బ్రహ్మదేవుడు 'తథాస్తు' అని ఆ అసురుడికి వరాన్ని ప్రసాదించి అక్కడి నుంచి వెళ్లిపోతాడు.



### మహిషాసురుడి అకృత్యాలు

మహిషాసురుడు మరికొందరు దేవతల వరాలు, అస్త్రాలు పొంది లోకంలోనే శక్తిమంతుడిగా మారతాడు. భూలోకంలోని రాజ్యాలను వశం చేసుకుంటాడు. రంబుడిని చంపిన రాక్షసులను, వారి కుటుంబాలను నాశనం చేస్తాడు. ఆ తర్వాత అసుర సైన్యంతో స్వర్గలోకంపై దండెత్తుతాడు. సమస్త దేవతలందరినీ సునాయాసంగా ఓడించి, ఇంద్రలోకాన్ని సొంతం చేసుకుంటాడు. పరాజయం పొందిన ఇంద్రుడు మరికొందరు దేవతలతో కలిసి బ్రహ్మదేవుడిని ఆశ్రయిస్తారు. ఆ తర్వాత వైకుంఠంలో ఉన్న విష్ణువు వద్దకు వెళ్తారు. అప్పుడు విష్ణువు కూడా 'నేనొక్కణ్నే అతడ్ని ఓడించలేను' అని చెబుతాడు. వారందర్నీ వెంటబెట్టుకొని కైలాసానికి వెళ్తాడు. మహేశ్వరుడు, బ్రహ్మలతో కలిసి విష్ణువు ఇంద్ర లోకానికి వెళ్లి, మహిషాసురిడితో యుద్ధం చేస్తాడు.

### మహిషాసురిడితో త్రిమూర్తుల యుద్ధం

త్రిమూర్తులు సహా సమస్త దేవతలు రాక్షస సైన్యంతో పోరాడుతారు. శివుడు త్రిశూలంతో అసురులను సంహరిస్తాడు. విష్ణువు దాడికి తట్టుకోలేక మహిషాసురుడు దున్నపోతు రూపంలోకి మారిపోతాడు. దేవతలపై విజృంభిస్తాడు. కొన్ని మంత్రాలు చదివి చనిపోయిన అసురులను మరింత శక్తిమంతులుగా చేసి బతికిస్తాడు. దీంతో దేవతలకు గెలుపు కష్టమైంది. విష్ణువు సుదర్శన చక్రం, శివుని త్రిశూలం కూడా మహిషాసురుడ్ని ఏం చేయలేకపోతాయి. అప్పుడు వారికి బ్రహ్మదేవుడు ఇచ్చిన 'పురుషులు చంపలేని వరం' జ్ఞప్తికి వస్తుంది.

### అఖండ శక్తి స్వరూపిణి: దుర్గాదేవి జననం

యుద్ధంలో అసుర విజయం, దేవతల నిస్సత్తువ చూసి మహిషాసురుడు హేళన చేస్తాడు. పరాజయం పాలైన దేవతలు కైలాసంలో సమావేశమవుతారు. బ్రహ్మదేవుని వరం ప్రకారం.. ఆ రాక్షసుడి అంతం కేవలం స్త్రీ చేతిలో మాత్రమే సాధ్యమని తెలుసుకుంటారు. లోకంలో అటువంటి శక్తిమంతురాలు ఎవరూ లేరని దేవతలు భయపడగా, విష్ణుమూర్తి నవ్వి 'లేపోతేనేం, మనమే సృష్టిద్దాం' అని సూచిస్తాడు. మహిషాసురుణ్ణి సంహరించే ఆ స్త్రీకి సమస్త దేవతల శక్తి, ధైర్యం ఉండాలని విష్ణువు నిర్ణయిస్తాడు. శివుడు ఆమెకు మూలాధారమైన స్త్రీ అంశం ఎవరిదని అడగ్గా, విష్ణువు అక్కడే పూలు కోస్తున్న పార్వతీ దేవియే అందుకు సరైనదని అభిప్రాయపడతాడు. శివుడి అంగీకారంతో పార్వతి కూడా లోక కల్యాణం కోసం సరే అని అంటుంది. సమస్త దేవతలు తమ శక్తులను, తేజస్సును ఆమెలోకి ప్రవేశపెడతారు. శివుడు తన త్రిశూలాన్ని, విష్ణువు సుదర్శన చక్రాన్ని, ఇంద్రుడు వజ్రాయుధాన్ని, సూర్యదేవుడు శక్తి కవచాన్ని, ఖడ్గాన్ని, పరాక్రమశాలి సింహాన్ని, విశ్వకర్మ బంగారు కవచాన్ని, మిగిలిన దేవతలు కూడా వారి అస్త్రాలను, దివ్యాయుధాలను దేవికి సమర్పిస్తారు. ఈ శక్తులు, అస్త్రాలను ధరించిన ఆ జగన్మాత అపారమైన తేజస్సుతో, దుర్గమ్మ రూపంలో, శక్తి స్వరూపిణిగా అవతరిస్తుంది. లోకాలను కాపాడటానికి అమ్మవారు యుద్ధానికి బయలుదేరుతారు.

### దుర్గమ్మ శక్తిస్వరూపం

సమస్త దేవతల శక్తులను పొందిన దుర్గమ్మ దివ్య రూపాన్ని చూసి వారంతా నమస్కరిస్తారు. ముల్లోకాలను పాలిస్తున్న మహిషాసురుడి సింహాసనం కింద భూమి ఒక్కసారిగా కంపిస్తుంది. ఆ శబ్దానికి భయపడి బయటకు వచ్చిన మహిషాసురుడు, సింహవాహనంపై రౌద్రంగా వస్తున్న స్త్రీ మూర్తిని చూస్తాడు. ఆ దేవి పొడవైన జుట్టు, స్వర్ణ కవచం, రౌద్రాగ్ని జ్వలించే నేత్రాలు, ఖడ్గంతో అసురుల శిరస్సులను ఖండిస్తూ వస్తుండగా, ఆమె తన వినాశనానికి వచ్చిందని గ్రహిస్తాడు. మహిషాసురుడి సైన్యం దుర్గమ్మను చూడగానే స్తంభించిపోతుంది. దుర్గమ్మ చేసే భయంకరమైన హుంకారానికి అసుర సైనికులు చెవులు పగిలి, రక్తం కక్కుకొని అక్కడికక్కడే మరణిస్తారు. సైన్యం నాశనం కావడాన్ని చూసిన మహిషాసురుడు తన శరీరాన్ని పెంచుకుంటాడు. దుర్గమ్మ అంతకంటే పెద్దగా కనిపించి 'ఒరేయ్! పొట్టి రాక్షసుడా!' అని గర్జిస్తుంది. మహిషాసురుడు తన శక్తులతో చనిపోయిన రాక్షసులకు తిరిగి ప్రాణం పోస్తాడు. వారిని విష్ణువు ఇచ్చిన సుదర్శన చక్రంతో దుర్గాదేవి శిరస్సులను ఖండిస్తుంది. శివుని త్రిశూలం దాటికి వారు బూడిదైపోతారు. ఆ రెండు దివ్యాస్త్రాలు ఆమె చుట్టూ తిరుగుతూ ఉంటాయి. వచ్చిన వారిని వచ్చినట్లు సంహరిస్తూ ఉంటాయి. అలా 10 కోట్ల మంది రాక్షసుల ఊచకోత కోసి రక్తసిక్తం అవుతుంది దుర్గాదేవి. ఆ రక్తాన్ని శుభ్రం చేయడానికి వరుణ దేవుడు వర్షాన్ని కురిపిస్తాడు.


### దేవీ శక్తుల పరాకాష్ట: మహిషాసుర మర్ధనం

యుద్ధంలో దేవి శక్తికి నిలువలేక, మహిషాసురుడు నక్కి నక్కి పోరాడతాడు. దొంగ దెబ్బ తీయడానికి ప్రయత్నిస్తాడు. అతను ఎన్నో మాయారూపాలు ధరిస్తాడు. చివరికి అమ్మవారి సింహం రూపంలోనే దేవిపై దాడి చేస్తాడు. దుర్గమ్మ త్రిశూలాన్ని ప్రయోగించినా, అసురుడు మాయాశక్తితో తప్పించుకొని యుద్ధాన్ని కొనసాగిస్తాడు. ఇలా తొమ్మిది రోజులు యుద్ధం కొనసాగుతూనే ఉంటుంది. ఈ పోరాటంలో దేవి శరీరంపై అనేక గాయాలవుతాయి. తొమ్మిదవ రోజున మహిషాసురుడు దున్నపోతు రూపంలోకి మారతాడు. పూర్తి వేగంతో వచ్చి దేవిపై దాడి చేస్తాడు. దీనివల్ల దేవి గాయపడుతుంది. ఆ క్షణంలో దుర్గమ్మ తన సంపూర్ణ శక్తిని ఎడమ కాలిలోకి నింపి, ఒక్కసారిగా భూమిపై బలంగా అడుగు పెడుతుంది. ఎంత తోసినా మహిషాసురుడు ఆమెను ఒక్క అంగుళం కూడా కదపలేకపోతాడు. దేవి దెబ్బల ధాటికి రక్తమోడుతూ పడిపోతాడు. దేవి అసురుడి ఛాతీపై కాలు మోపి, త్రిశూలాన్ని అతడి కడుపులోకి దించుతుంది. మరణిస్తున్న మహిషాసురుడ్ని చూసి దేవి శాంతించి 'ఇకపై నిన్ను తలవకుండా నన్నెవరూ పూజించరు' అనే వరం ఇస్తుంది. ఆ వెంటనే తన ఖడ్గాన్ని పైకెత్తి, దేవతలందరూ చూస్తుండగా, మహిషాసురుడి శిరస్సును ఖండిస్తుంది. దేవతలు పూల వర్షాన్ని కురిపిస్తారు. లోకానికి విముక్తిని ప్రసాదించిన ఆ జగన్మాతకు వారు 'మహిషాసుర మర్దని' అనే కొత్త నామాన్ని ఇస్తారు.నాటి నుంచి 'దుర్గాదేవి'కి 'మహిషాసుర మర్ధిని'గా ప్రతీయేటా 'నవరాత్రులు' పూజలందుకుంటోంది.!!



# ఎన్నికల నిబంధనలు పాటించాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని





**నేటి సాక్షి, సిరిసిల్ల:** ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు . సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లికలెక్టర్ హరిత, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, రాష్ట్రంలోహాఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్, పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్ సరిపోయేంత మెటీరియల్ అన్ని సరిగా చూసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీపీఓ షర్ఫుద్దీన్, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కాళరాత్రి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. సాయంత్రం గ్రామ సేవ హంస వాహనాలపై దేవతామూర్తులను పురవీధుల్లో దర్శనమివ్వగా.. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకున్నారు.



## పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నేటి సాక్షి, వేములవాడ:** యువత పట్టుదలతో కష్టపడి చదివడంతో పాటు గొప్ప స్థాయికి ఎదగాలని ఆక్షాంక్ష ఉంటే తప్పకుండా విజయం సాధిస్తారని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణం లోని తిప్పపూర్‌కి చెందిన నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన యువకుడు విష్ణువర్ధన్ గ్రూప్ వన్ ఫలితాల్లో 189వ ర్యాంకుతో సత్తా చాటి సిద్ధిపేట కలెక్టరేట్లో అసిస్టెంట్ ఆడిటర్ ఆఫీసర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టడంతో వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్ అభినందించారు. చిన్న తనం నుండే ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల మోటివేషన్ క్లాసులు వినడం ద్వారా తాను కూడా ఉన్నత ఉద్యోగం సివిల్ సర్వీసెస్ చేపట్టాలన్న లక్ష్యం ఏర్పడడంతోనే విష్ణువర్ధన్ గ్రూప్ 1 లో ఉద్యోగం సాదించారని తెలిపారు.



వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి అగ్రహారం జోడు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రమాదేవికి ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఈవో వెంట దేవస్థానం పర్యవేక్షకుడు శ్రీ విజయ్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగమరావు ఉన్నారు.
- నేటి సాక్షి, వేములవాడ

# కలెక్టర్ హరిత బాధ్యతల స్వీకరణ



## శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు

**నేటి సాక్షి, సిరిసిల్ల:** జిల్లా కలెక్టర్‌గా ఎం హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త కలెక్టర్‌ను కలిసిన రాజన్న ఆలయ ఈవో

**నేటి సాక్షి, వేములవాడ:** సిరిసిల్ల కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హరితను వేములవాడ రాజన్న ఆలయ ఈవో ఎల్ రమాదేవి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవో పూల మొక్కతో శుభాకాంక్షలు తెలిపి, ఆలయం తరపున శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. చివరగా, ఈవో ఎల్. రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని కలెక్టర్‌కు అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై, ప్రస్తుత పనుల పురోగతిపై ఆరా తీశారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

**నేటి సాక్షి, సిరిసిల్ల:** కలెక్టర్‌గా హరిత బాధ్యతలు స్వీకరించగా, ఎస్పీ మహేష్ బి.గితే సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.





## సీనియర్ నాయకులకే టికెట్ ఇవ్వాలి

**నేటి సాక్షి, గంభీరావుపేట:** గత ఇరవై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి సేవలందిస్తున్న సీనియర్ నాయకులకు రాబోయే జెడ్పీటీసీ ఎన్నికల్లో టిక్కెట్ కేటాయించాలని గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఇటీవల కాలంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి అవకాశం ఇస్తే తమకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. ఖచ్చితంగా సీనియర్‌లకే ప్రాధాన్యం ఇవ్వాలని నిమ్మళ తిరుపతి గౌడ్, ఎల్లే బాలకృష్ణ, గొపగారి లక్ష్మీనారాయణ, భూక్యా మోహన్ నాయక్, ఆర్ నాగయ్య, సయ్యద్ ఉమర్ అలీ, దమ్మా శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర కిషన్ గౌడ్, ఇడిగిపర్తి రాములు, మేరుగు నాగభూషణం, సీహెచ్ చిన్నమల్లయ్య, మొహమ్మద్ అక్బర్ ఖాన్, ధర్మయ్య, రాంచంద్రం, జోగు సురేష్, అంబటి ఎల్లయ్య, దేవరాజ్ గౌడ్, చింతల రవీందర్, మిద్దె రాజయ్య, నీలా కంఠం, హన్మాండ్లు గౌడ్, సయ్యద్ కలీంతో పాటు పలువురు నేతలు డిమాండ్ చేశారు.

## రేషన్ డీలర్ల అరెస్ట్



**నేటి సాక్షి, రాయపోల్ :** రేషన్ డీలర్ల పెండింగ్ కమిషన్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరిన రాయపోల్ మండల రేషన్ డీలర్లను రాయపోల్ ఎస్ఐ మానస అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు అయిన వారిలో హరిబాబు సెట్,మదు, మద్దూరి ఎల్లం, బిక్షపతి, రాం దాస్,లక్మారెడ్డి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న పాట్నా హైకోర్టు జస్టిస్

**నేటి సాక్షి, వేములవాడ :** వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గున్ను అనుపమ చక్రవర్తి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి విచ్చేసిన గౌరవ న్యాయమూర్తిని ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణ కుంభంతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం, కళ్యాణ మండపంలో వేదపండితులు, అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. ప్రధాన ఆలయ పర్యవేక్షకుడు రాజేందర్ స్వామివారి ప్రసాదాన్ని గౌరవ న్యాయమూర్తి గారికి అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రవీణ్, వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, ప్రొటోకాల్‌జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, కోర్టు సిబ్బంది, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





# ట్రోఫీని తిరస్కరించిన భారత ఆటగాళ్లు




**ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ పాకిస్థాన్‌పై అద్భుత విజయం సాధించింది. కానీ ఆ తర్వాత జరిగిన పరిణామాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోవడానికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండానే ఆటగాళ్లు డగౌట్‌కు వెళ్లిపోయారు. భారత్ ట్రోఫీని తిరస్కరించినట్లు ప్రెసెంటేటర్ ప్రకటించారు. దీంతో గ్రౌండ్‌లో ఉన్న ట్రోఫీని వెనక్కి తీసుకెళ్లారు. టీమిండియా ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే సంబరాలు చేసుకున్నారు.**

ఈ ఊహించని సంఘటనతో దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. భారత జట్టు ఈ విజయంతో 21 కోట్ల రూపాయల ప్రైజ్‌మనీ గెలుచుకుంది. భారత జట్టు ట్రోఫీ తీసుకోవడానికి నిరాకరించడంతో బహుమతి ప్రదానోత్సవం ఆలస్యమైంది. అదే సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు కూడా తమ డ్రెస్సింగ్ రూమ్‌లోనే ఉండిపోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఇరు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఈ టోర్నమెంట్‌లో.. మొదటి నుంచి వాతావరణం వేడిగా ఉంది. అంతకుముందు జరగాల్సిన ట్రోఫీ ఫోటో షూట్‌కు కూడా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. టోర్నమెంట్‌లో లీగ్, సూపర్ ఫోర్ మ్యాచ్‌లలో ఇరు జట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్ కూడా ఇచ్చుకోలేదు.

ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి తొమ్మిదోసారి ఆసియా కప్ గెలుచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. 13 ఓవర్లలో 113/1 స్కోరుతో బలంగా కనిపించింది. కానీ భారత స్పిన్నర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో.. పాకిస్థాన్ కేవలం 33 పరుగులలో 9 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. కుల్దీప్ యాదవ్ ఒకే ఓవర్లో మూడు వికెట్లతో సహా మొత్తం నాలుగు వికెట్లు తీసి పాకిస్థాన్‌ను కుప్పకూల్చాడు. బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి ఒక్కొక్కరు రెండు వికెట్లు తీశారు. భారత్ 147 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ షురూ చేసింది. కానీ 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో తిలక్ వర్మ అద్భుతంగా ఆడి 51 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సంజూ శాంసన్, శివమ్ దూబేతో కలిసి ముఖ్యమైన భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును విజయం వైపు నడిపించాడు. చివర్లో రింకూ సింగ్ బౌండరీతో ఒక బంతి మిగిలి ఉండగానే భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు.

# ఆసియా కప్ ట్రోఫీతో పారిపోయిన పాకిస్థాన్ మంత్రి

**దుబాయి:** పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఆసియా కప్ ఆడిన భారతదేశం, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్తాన్ అంతర్గత మంత్రి కూడా అయిన మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకోవడానికి నిరాకరించింది. భారత వైమానిక జెట్లను కాల్చివేసినట్లు తన దేశం చేసిన వాదనను ప్రస్తావిస్తూ, ఇటీవల ఆయన రెచ్చగొట్టే ట్వీట్ కూడా చేశారు. అంతేకాకుండా ఉగ్రవాద భావజాలంతో భారతీయ పౌరులను పొట్టన పెట్టుకున్న పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పడానికి వారితో కరచాలనం, ట్రోఫీ అందుకోవడానికి నిరాకరించింది. ఏ ఇతర అధికారి నుంచైనా ట్రోఫీని స్వీకరించడానికి మెన్ ఇన్ బ్లూ సిద్ధంగా ఉందని స్పష్టంగా చెప్పింది. కానీ నఖ్వీ మాత్రం స్పందించలేదు. దీని ఫలితంగా విజేత జట్టుకు కప్ ఇవ్వలేదు. పాకిస్తాన్ తన కపట బుద్ధి చూపించుకున్నా సరే భారత జట్టు వేడుకలకు వెనుకాడలేదు. 'ఊహాత్మక ట్రోఫీ'తో సెలబ్రేషన్స్ చేసుకుంది. ఆన్‌లైన్ ఎమోజీలను వాడుకొని అభిమానులకు ఆనందాన్ని పంచింది. 2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ విజయాన్ని రోహిత్ శర్మ ఆసక్తికరంగా జరుపుకున్నాడు, 2022లో ఫిఫా ప్రపంచ కప్ గెలిచిన తర్వాత లియోనెల్ మెస్సీ ట్రోఫీ వాక్‌ను గుర్తుకు తెచ్చింది. ఆసియా కప్ గెలిచిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ ఆ సెలబ్రేషన్ శైలిని అనుకరించాడు. పాకిస్తాన్ మంత్రి కప్ ఇవ్వకుండా వెళ్లిపోయినా ఊహాత్మక కప్‌తో ఆ వాక్‌ను గుర్తు చేశాడు. చేతిలో ట్రోఫీ లేకపోవడం విజేత జట్టు మానసిక స్థితిని దెబ్బతీసినట్లు కనిపించడం లేదు. అన్నింటికంటే, ఒక ప్రధాన పోటీ ఫైనల్‌లో ఒకరి ప్రధాన ప్రత్యర్థిపై ఉత్కంఠభరితమైన విజయం తర్వాత ఇలాంటిది చాలా చిన్నది అయిపోతుందని. అదే టీమిండియా ఆటగాళ్లలో కూడా కనిపించాం. చిరకాల ప్రత్యర్థినిపై ఉత్కంట పోరులో గెలిచిన ఆత్మవిశ్వాసం, ఆనందం వారిలో కనిపించింది. కప్ చేతులో లేదనే భావన ఏ మాత్రం లేదు. ప్రజెంటేషన్ వేదికపై ఇలా చేసిన టీమిండియా ఆటగాళ్లు తర్వాత సోషల్ మీడియాలో కూడా ఎమోజీలతో సెలబ్రేషన్స్‌చేసుకున్నారు. హార్దిక్ పాండ్యా తన టీ20 వరల్డ్‌కప్‌లో ఇచ్చిన స్టిల్‌ను మరోసారి ఇచ్చి దాని పక్కనే కప్ ఎమోజీ పోస్టు చేశాడు. ఆ ఫొటోను తన ఇన్‌స్టాలో పోస్టు చేశాడు. మిత్రులు అభిషేశర్మ, శుభ్‌మన్ గిల్ కూడా ఎమోజీ కప్‌తో సెలబ్రేషన్స్‌చేసుకున్నారు. ఫొటోను ఇన్‌స్టాలో పోస్టు చేశారు. దానికి విన్నర్ అని క్యాప్షన్ పెట్టారు. ఆసియా కప్ ఫైనల్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగి ఇండియాకు విజయాన్నే కాదు ట్రోఫీని అందించిన తిలక్ వర్మ కూడా సూర్యకుమార్‌తో కలిసి ఎమోజీకప్‌తో ఫోజులు ఇచ్చారు. సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2025 ఆసియా కప్‌లో పాకిస్తాన్‌పై భారతదేశం వరుసగా మూడవ విజయం సాధించింది. ఒకటి ఫైనల్‌లో అయింతే రెండు టోర్నమెంట్ గ్రూప్, మరొకటి సూపర్ 4 దశల్లో వచ్చాయి. మెన్ ఇన్ బ్లూ మూడు మ్యాచ్‌లను ఛేజింగ్‌లో గెలిచింది.



# బీసీసీఐ కొత్త ప్రెసిడెంట్‌గా మిథున్ మన్హాస్




భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుఅధ్యక్షుడిగా.. ఢిల్లీ మాజీ కెప్టెన్, డొమెస్టిక్ క్రికెట్ గ్రేట్ మిథున్ మన్హాస్ నియమితులయ్యాడు. ముంబైలోని కార్యాలయంలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో.. మిథున్ మన్హాస్‌ను ఏకగ్రీవంగా ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా, కార్యదర్శిగా దేవజిత్ సైకియా, సంయుక్త కార్యదర్శిగా ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, కోశాధికారిగా రఘురామ్ భట్ ఎన్నికైనట్లు వెల్లడించాయి. ఒక్కటే నామినేషన్ దాఖలు కావడంతో 45 ఏళ్ల మిథున్ మన్హాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఇటీవల 70వ వసంతంలోకి అడుగుపెట్టడంతో రోజర్ బిన్నీ.. బీసీసీఐ అధ్యక్ష పదవికి ఆగస్టులో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో మిథున్ మన్హాస్ బీసీసీఐ అధ్యక్షుడిగా పని చేయనున్నాడు. 1979 అక్టోబర్ 12న జమ్మూ కశ్మీర్‌లో జన్మించారు మిథున్ మన్హాస్.. టీమ్‌ఇండియా తరుపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అయినప్పటికి దేశవాళీ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సుదీర్ఘ దేశవాళీ కెరీర్?లో 157 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు, 130 లిస్ట్-ఎ మ్యాచ్‌లతో పాటు 55 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం మన్హాస్‌కు ఉంది. మన్హాస్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 1714 పరుగులు సాధించాడు, వాటిలో 27 సెంచరీలు ఉన్నాయి, వీటిలో 4126 పరుగులు ఉన్నాయి. అయితే భారత్ జట్టు తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడని మిథున్ మన్హాస్‌కి.. ఢిల్లీ క్రికెట్ వర్గాల్లో తెలివైన, చాకచక్యంగా వ్యవహరించే వ్యక్తిగా పేరుంది. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక మిథున్ జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌ను చక్కదిద్దేందుకు పరిపాలనా బాధ్యతలు చేపట్టాడు. ఇక మన్హాస్‌కు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తన ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూర్య రెండుసార్లు షేక్‌హ్యాండ్ ఇచ్చాడు

## సూర్యకుమార్‌పై పాక్ కెప్టెన్ ఆరోపణలు



ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో ఓడిన పాకిస్థాన్ మరోసారి వక్రబుద్ధి ప్రదర్శించింది. మ్యాచ్ అనంతరం ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా భారత జట్టును తీవ్రంగా విమర్శించాడు. భారత్ తన చర్యలతో క్రికెట్‌ను అగౌరవపరుస్తోందని అన్న సల్మాన్, కెప్టెన్ సూర్యకుమార్‌పై కూడా గంభీరమైన ఆరోపణలు చేశాడు. ఈ టోర్నీలో భారత్– పాక్ తలపడిన తొలి మ్యాచ్ నుంచే కాంట్రవర్సీలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 14న జరిగిన ఈ మ్యాచ్‌లో పాక్ ఆటగాళ్లకు టీమ్ఇండియా ప్లేయర్లు షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. ఇది వివాదస్పదం అయ్యింది. ఆ తర్వాత సూపర్ 4, ఫైనల్ లోనూ టీమ్ఇండియా ప్లేయర్లు ఇదే ఫాలో అయ్యారు. దాయాది దేశం ఆటగాళ్లతో కరచాలనం చేసేందుకు నిరాకరించారు. ఫైనల్ మ్యాచ్ అనంతరం ట్రోఫీ ప్రజెంటేషన్ సమయంలో కాసేపు హైడ్రామా జరిగింది. పాకిస్థాన్‌కు చెందిన మోసిన్ నఖ్వీ ప్రస్తుతం ఏసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఈయన ఏసీసీ ప్రెసిడెంట్ హోదాలో ఛాంపియన్‌గా నిలిచిన టీమ్ఇండియాకు ట్రోఫీ అందించాల్సి ఉంది. కానీ ఆయన చేతులమీదులగా ట్రోఫీ తీసుకునేందుకు మనోళ్లు నిరాకరించారు. దీంతో నఖ్వీ ట్రోఫీని తీసుకుని వెళ్లిపోయారు. ఫైనల్లో భారత్ చేతిలో ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయిన తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో ఆఘా మాట్లాడుతూ "ఈ టోర్నమెంట్‌లో భారత్? చర్యలు మమ్మల్ని చాలా నిరాశపర్చాయి. కరచాలనం చేయకపోవడం మమ్మల్ని అగౌరవపర్చినట్లు కాదు, క్రికెట్‌ను అగౌరవపరుస్తున్నారు" అని సల్మాన్ అన్నాడు. "మంచి జట్లు ఇలా ప్రవర్తించవు. కానీ మేం మా బాధ్యతలను నెరవేర్చాలని కోరుకున్నాము. అందుకే ట్రోఫీతో ఒంటరిగా ఫోజులిచ్చాము. మేం అక్కడ నిలబడి మా పతకాలను అందుకున్నాము. నేను కఠినంగా మాట్లాడాలనుకోవడం లేదు. కానీ వాళ్లు చాలా అగౌరవంగా ప్రవర్తించారు" అని తెలిపాడు. కాగా, ఈ క్రమంలోనే కెప్టెన్ సూర్యపై పాక్ సారథి సల్మాన్ గంభీరమైన ఆరోపణలు చేశాడు. తనకు సూర్య రెండుసార్లు షేక్ హ్యాండ్ ఇచ్చినట్లు ప్రెస్ కాన్ఫరెన్స్ లో చెప్పాడు. "టోర్నీ ప్రారంభం కాకముందు, సెప్టెంబర్ 09న కెప్టెన్ల ప్రీ టోర్నమెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగింది. ఆ సమావేశంలో మేమిద్దం కలిశాం. అప్పుడు సూర్య నాకు రెండుసార్లు షేక్?హ్యాండ్ ఇచ్చాడు. కానీ కెమెరాల ముందు మాత్రం అతడు నాతో చేయి కలపడు. అయితే అతడు తనకు ఇచ్చిన సూచనలు పాటిస్తున్నాడేమో. కానీ, ఇది అతడి వ్యక్తిగతానికి సంబంధించినది అయితే మాత్రం నాకు షేక్ హ్యాండ్ ఇచ్చేవాడే" అని సూర్యపై ఆరోపణలు చేశాడు. అలాగే టీమ్ఇండియా ప్రజెంటేషన్ సెషన్?లో పాల్గొనకపోవడంపైనా అఘా స్పందించాడు. "క్రికెట్?లో నేను ఇలాంటిది చూడడం ఇదే తొలిసారి. ఈ టోర్నీలో ఏదైతే జరిగిందో అది దురదృష్టకరం. అయితే ఇది ఎక్కడో ఒక చోట ఆగిపోతుందని నమ్ముతున్నాను. ఎందుకంటే ఇలాంటివి క్రికెట్ ఆటకు మంచివి కాదు. గతంలో జరిగినట్లే ఇవాళ కూడా ఏసీసీ ప్రెసిడెంటే ట్రోఫీని అందించాలని అనుకున్నారు. కానీ వాళ్లు అది స్వీకరించకపోతే ఎలా? మరి ఆయన నుంచి దానిని అంగీకరించకపోతే, ట్రోఫీని ఎలా అంగీకరిస్తారు?" అని అఘా అన్నాడు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





## మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ

సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది" అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా మాట్లాడారు. ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది" అని చెప్పారు. ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హానీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.



## టీమిండియాకు చిరంజీవి, పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు

### తెలుగుతేజానికి ప్రశంసల వెల్లువ

ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఈ అద్భుత విజయంతో దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. భారత జట్టు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యంపై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. యువ ఆటగాడు తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో అతనిపై కూడా ప్రశంసల వర్షం కురుస్తుంది. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో.. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా చూపించిన ప్రదర్శన అద్భుతం. టీమ్ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం మెచ్చుకోవల్సిందే. ప్రత్యేకంగా తిలక్ వర్మకు అభినందనలు. ప్రతి భారతీ-యుడికి ఇది గర్వకారణం" అని తెలిపారు. టాలీవుడ్ హీరో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా భారత జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపిస్తూ పోస్ట్ పెట్టారు. టీమ్ ఇండియా మరోసారి తమ సత్తా చూపించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్ కైవసం చేసుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమయ్యింది అని అన్నారు. ఇది మన భారతదేశానికి ముందస్తు దసరా కనుక. దీన్ని దేశమంతా సెలబ్రేట్ చేసుకుంటుంది అని పవన్ కళ్యాణ్ పోస్ట్ చేయగా, ఇది కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తమిళ, మలయాళ సినీ తారలు కూడా భారత జట్టును అభినందించారు. మలయాళ సూపర్ స్టార్లు మమ్ముట్టి, మోహన్ లాల్, తదితరులు భారత జట్టు విజయాన్ని మెచ్చుకున్నారు. మమ్ముట్టి మాట్లాడుతూ, "టీమిండియా కేవలం ఆసియా కప్ గెలవడమే కాకుండా, అన్ని మ్యాచ్‌లలో పకడ్బందీగా ఆధిపత్యం చూపించింది. ఇది వారి అసాధారణ సామర్థ్యాన్ని నిరూపిస్తుంది" అని పేర్కొన్నారు. యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ కూడా తన ఆనందాన్ని ట్విట్టర్‌లో పంచుకున్నారు. ఈ విజయం భారత క్రికెట్‌కి గర్వకారణం. తిలక్ వర్మ మంచి ఆటగాడు, అతని ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది అంటూ అభినందనలు తెలిపారు.



## క్యూట్ ఫొటోలు షేర్ చేసిన రీతూ వర్మ

తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.



## నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హయతి



అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# రైల్వే స్టేషన్ కు పార్కింగ్ స్థలం నిర్మించాలి

- కంకర లోడింగ్ను స్టేషన్ వెనుక భాగాలకు మార్చాలి
- ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరచాలి.
- నిరుపయోగంగా పడి ఉన్న ఖాళీ స్థలంలో అవసరం ఉన్న కార్యాలయాలు నిర్మించాలి.
- ఐలాపూర్ రోడ్డులో కల్లూరు రోడ్డును కలుపుతూ బీ.టీ రోడ్డును నిర్మించాలి.
- స్పెషల్ రైళ్ళను ఈ రైల్వేస్టేషన్లో ఆపాలి.



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్(గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల డివిజన్ కేంద్రంలోని రైల్వే స్టేషన్లో అన్ని రకాల వాహనాలు నిలుపుటకు రవాణా సౌకర్యం కొరకు పార్కింగ్ ప్రాంగణం నిర్మించాలని ప్రభుత్వాలను రైల్వే అధికారులను కోరినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు ప్రధాన కార్యదర్శి ఎం డి ముక్రం లు డిమాండ్ చేశారు. సోమవారం కోరుట్ల రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలను సిపిఐ బృందం పర్యటించిన పిమ్మట వారు మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలోని కోరుట్ల డివిజన్ కేంద్రంలో గల రైల్వే స్టేషన్లో అసౌకర్యంగా ఉన్న స్థితిగతులను అధ్యయనం చేసినట్టు తెలిపారు. 9 సంవత్సరాల క్రితం నిర్మితమైన ఈ రైల్వే స్టేషన్ కు గతంలో ఉన్న కల్లూరు రోడ్డు నుండి రైల్వే స్టేషన్ వరకు వెళ్లే ప్రయాణికులకు ఇతర వాహనాల రహదారిని మూసివేయబడింది.ఆ రహదారి కాకుండా బాలిస్టు లోడింగ్ ట్రాక్ నిర్మాణం రైల్వే స్టేషన్ ముందు నుండి ట్రాక్ నిర్మాణం చేపట్టడం సరికాదన్నారు.ఆ ప్రాంతంలో నిల్వ ఉన్న కంకర కుప్పలను రైల్వే స్టేషన్ వెనుక భాగమునకు మార్చి, బాల లాస్ట్ లోడింగ్ ట్రాక్ పనులను చేపట్టి, ప్రయాణికుల సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.అలాగే ఈ మధ్యకాలంలో బొంబాయి, హైదరాబాద్, తిరుపతి, వరంగల్, విజయవాడ నగరాలకు వెళ్లే రైళ్లను కోరుట్ల రైల్వే స్టేషన్లో స్టాప్ కల్పించాలని, కోరుట్ల బస్సు స్టాప్ నుండి కల్లూరు రోడ్డు వెళ్లే రైల్వే రహదారి పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలన్నారు. బాలిస్టు లోడింగ్ ట్రాక్ నిర్మాణాన్ని వెంటనే రైల్వే స్టేషన్ వెనుక బాగామునకు మార్చాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కె సంజయ్ కుమార్ లు వెంటనే చర్చతీసు కోవాలన్నారు. దక్షిణ మధ్య రైల్వే మరియు భారతీయ రైల్వే శాఖ అధికారులకు ఇబ్బంది కలగకుండా, కోరుట్ల ప్రజల పక్షాన వినతి పత్రం ద్వారా కోరుతున్నామని తెలిపారు.

# శ్రీమహంకాళి సేవా సమితి సభ్యులను సన్మానించిన ప్రిథ్వీరాజ్




**నేటి సాక్షి జిన్నారం :(పటాన్చెరు) :** ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించబడే శ్రీ మహంకాళి సేవా సమితి ఆధ్వర్యంలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈసారి కూడా భక్తి శ్రద్ధలతో, సాంస్కృతిక వైభవంతో నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్, సేవా సమితి సభ్యులను శాలువాలతో సన్మానించనారు.నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలు మాత్రమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగలు. ప్రతిరోజూ చిన్నారులతో పాటు యువత, మహిళలు పాల్గొని కూచిపూడి, సంగీతం, నృత్యాలతో ఈ వేడుకలను మరింత శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు.ఈ విశిష్టమైన వేదిక ద్వారా సమాజంలో ఐక్యత, భక్తి, సాంస్కృతిక విలువలు పటిష్టం అవుతున్నాయి.ఈ పుణ్యకార్యానికి శ్రీ మహంకాళి సేవా సమితి గౌరవాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ శ్రీ సఫాన్నదేవ్, అంకితభావంతో పనిచేస్తున్న బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను.మీరు అందించిన ఈ వారసత్వాన్ని తప్పకుండా కొనసాగిస్తూ, భవిష్యత్తు తరాలకు అందిస్తాం" అని తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశ్ రావు, టప్ప కుమార్, ఎట్టయ్య, ఫైర్ నరసింహారెడ్డి, బుచ్చయ్య, మల్లయ్య, కృష్ణ, తదితరులను శాలువాలతో సన్మానించరు.

# వైభవం.. కల్యాణ వెంకన్న వసంతోత్సవం..!

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి 5.30గంటల వరకు వసంతోత్సవం వైభవంగా జరిగింది. వసంత ఋతువులో మలయప్ప స్వామికి జరిగే ఉత్సవానికి 'వసంతోత్సవం' అని పిలుస్తారు. సుగంధ భరిత పుష్పాలను స్వామికి సమర్పించటమే కాకుండా వివిధ రకాల ఫలాలను తెచ్చి స్వామికి నివేదించుట కూడా ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. బ్రహ్మోత్సవాలలో స్వామి, అమ్మవార్లు, ఉదయం, సాయంత్రం అలంకరణలు, వాహన సేవల్లో పాల్గొని అలసి వుంటారు. కావున ఉపశమనం కల్పించేందుకు వసంతోత్సవాలు నిర్వహిస్తారని వేద పండితులు తెలిపారు. వసంతోత్సవంలో భాగంగా చందనంతో పాటు పలురాకల సుగంధ పరిమళ ద్రవ్యాలతో శ్రీ, భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి విశేషంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు, భక్తులు, వాహన మోత దారులతో కలసి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, సోదరుడు చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, చెవిరెడ్డి



మంజుల దంపతులతో పాటు కుటుంబ సభ్యులు అందరూ ఆహ్లాదకరంగా వసతాలు (గంధం కలిపిన నీళ్ల) చల్లుకున్నారు. వేద పాఠశాల పిల్లలతో కలిసి ఆనందం పంచుకున్నారు.

# సుదీర్ఘ సేవకు వీడ్కోలు పలకనున్న ఆర్మీ జవాన్

- పదవీ విరమణ శుభాకాంక్షలు
- సుదీర్ఘ సేవకు వీడ్కోలు పలకనున్న ఆర్మీ జవాన్ చిలుకూరు ముద్దుబిడ్డ బెల్లంకొండ రవి
- 20 సంవత్సరాల పాటు దేశ రక్షణకు సేవలందించిన భారత సైనికుడు
- ఆపరేషన్ సింధూర్లో పంజాబ్లోని ఫిరోజ్పూర్ సరిహద్దుల్లో పాల్గొన్న చిలుకూరు జవాన్

**నేటి సాక్షి చిలుకూరు :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామానికి చెందినటువంటి బెల్లంకొండ రవి సన్నాఫ్ వేలాద్రి, తన బాల్యం ఫస్ట్ క్లాస్- 7 క్లాస్ వరకు చిలుకూరు నవభారత్ స్కూల్లో 1992- 98, 8వ క్లాస్ , తొమ్మిదవ క్లాస్ వరకు చిలుకూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో, 1998- 2000 అదేవిధంగా టెన్త్ క్లాస్ కోదాడలో ప్రగతి విద్యా నికేతన్ 2000 - 2001, ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం మండల సహకార జూనియర్ కాలేజ్ కోదాడ, డిగ్రీ లో ప్రథమ సంవత్సరం జాయిన్ అయ్యే సమయంలో దేశం మీద ప్రేమ, అభిమానంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 2003 సంవత్సరంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొని మొదటి సెలక్షన్లు సెలక్షన్ అయ్యాడు. మహారాష్ట్రలో హేమ నగర్ లోని ట్రైనింగ్ 31- 7 -2005 జాయిన్ అయ్యాడు. తన మొదటి పోస్టింగ్ పంజాబ్లో ఫిరోజ్పూర్, తర్వాత 2006 నుండి 2009 వరకు జమ్మూ లో సత్ వారిలో, తర్వాత 2011 జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్ లోని బద్గం, తర్వాత 2011 నుండి 2014 వరకు పంజాబ్లో గురుదాస్పూర్, 2015 నుండి 18 వరకు పంజాబ్ లోనే మిర్థల్, (హిమాచల్ ప్రదేశ్ బోర్డర్ ) 2018 నుండి 2020 వరకు మహారాష్ట్రలో ట్రైనింగ్ సెంటర్ అహమదా నగర్, తర్వాత 2020 నుండి 23 వరకు పంజాబ్లో బాదంతి, 2023 ఫిబ్రవరి 25వ తారీకు నుండి సెప్టెంబర్ రెండో తారీకు 2025 వరకు పంజాబ్, నాలుగు తొమ్మిది 2025 నుండి 30 9 2025 అహ్మదా నగర్ డ్యూటీ లో దేశ రక్షణకై మన భారత దేశంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్రాల సరిహద్దుల్లో సేవలు అందించి 2025 9 30వ తారీకు సుదీర్ఘ సేవకు వీడ్కోలు పలుకుతున్నాడు. 22 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో తను సాధించిన మెడల్స్ స్పెషల్ సర్వీస్ మెడల్ సురక్ష 4 -4 -2007లో వచ్చినది. హయార్టిట్యూడ్ మెడల్ 5 -7- 2010 సైన్య సేవా మెడల్ జమ్మూ కాశ్మీర్ 6 -1- 2011 9 సంవత్సరాల లాంగ్ సర్వీస్ మెడల్ 6 -10- 2012 75 ఇండిపెండెన్స్ మెడల్ 15- 8- 2022 20 సంవత్సరాల లాంగ్ సర్వీస్ మెడల్ 6 -10- 2023 తను సాధించిన మెడల్స్. ప్రమోషన్స్ 2011, 2016, 2019, 2021, విధంగా 22 సంవత్సరాల సుదీర్ఘ



పోరాటంలో చివరగా ఆపరేషన్ సింధూరిలో కూడా పాల్గొన్నాను అని చెప్పడం జరిగింది. ఇలాంటివి ఎన్నో వడదొడుకులు ఎదుర్కొన్నానని సూచించాడు. తను సాధించిన మెడల్స్ ప్రమోషన్స్ నాకు చాలా ఆనందంగా ఉందని కొనియాడారు.

## సరస్వతి దేవిగా...



**నేటి సాక్షి జిన్నారం :** జిన్నారం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం రోజునా సరస్వతి దేవిగా పూజలందుకున్నారు

## శ్రీ శ్రీ శ్రీ సరస్వతి అవతారంలో దుర్గామాత

ధన్వాడ, మరికల్ మండలాల్లో ఘనంగా పూజలు....



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 29 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మరికల్ మండలాల్లోని వివిధ గ్రామాలలో పండుగను పురస్కరించుకొని సోమవారం నాడు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ దేవీ నవరాత్రులను పురస్కరించుకొని సోమవారం నాడు అమ్మవారు శ్రీ శ్రీ శ్రీ సరస్వతి దేవిగా దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆయా గ్రామాల్లోని దేవాలయంలో అమ్మవారి విగ్రహాలు ప్రతిష్టాపన చేసిన వద్ద అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు హాజరై ముక్కును తీర్చుకున్నారు

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్



**నేటి సాక్షి (జిన్నారం) :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ కిషన్, ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా తీరొక్క పూలతో బతుకమ్మలు చేసి ఆడి పాడారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ... ప్రకృతి మాతను పూజిస్తూ బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆయా శాఖల ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

## బెల్లం టీ స్టాల్ ప్రారంభం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 29 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో రైతురు వెళ్లే రహదారిలో బెల్లం టి స్టాల్ ను నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేట జిల్లా కాంగ్రెస్ నాయకులు గొల్ల కృష్ణయ్య,గొల్ల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెలగొంది వీరన్న, మాజీ ఎంపిటిసి సీమ సీమ గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నయ్య, గాజుల మొహమ్మద్, గోవర్ధన్, టైసన్ రాఘవేంద్ర, పెంట మీద సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
10
మంగళవారం
30 సెప్టెంబర్2025

# శ్రీమహాలక్ష్మీ, సరస్వతి అవతారంలో అమ్మవారు



## పట్టు వస్త్రాలు సమర్పించిన లీలా కృష్ణ దంపతులు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)రామచంద్రాపురం :** మండలంలోని సూరావారిపల్లి లో సురభి గోసంరక్షణ శాలలో ఏక వీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ ప్రతాప్ స్వామీజీ సారధ్యంలో జరుగుతున్న శరన్న దసరా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం, సోమవారం శ్రీ మహాలక్ష్మీ, సరస్వతీ అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక, కోలాటాలు, భజనలు, ప్రముఖ హరికథా దాసులు సుబ్రహ్మణ్యం చే హరికథా కాలక్షేపం భక్తులను ఆకట్టుకుంటుంది ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ న్యాయవాది మోమిడి లీలా కృష్ణ దంపతులు తిమ్మరాజు పల్లిలోని తమ గృహం నుంచి బంధుమిత్రులతో కలిసి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా లీలా కృష్ణ దంపతులకు ఆలయ కార్యనిర్వాహకులు ప్రవీణ్ ,హరి, యుగంధర్,పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు ఆయన చేతుల మీదుగా వివిధ హారతులిచ్చి అమ్మవారిని మొక్కులు తీర్చుకున్నారు అనంతరం అమ్మవారి యాగశాలలో జరుగుతున్న హెూమాల నందు భాగస్వాములు చేసి పూర్ణాహుతి గావించారు అనంతరంఆ దంపతులకు ఘనంగా సన్మానించి అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దసరా మహెూత్సవాలను పురస్కరించుకొని ఈ బహుత్కర కార్యక్రమం నా చేతుల మీదుగా పట్టువస్రాలు సమర్పించి, అమ్మవారికి నా చేతుల మీదుగా వివిధ రకాల హారతులు ఇవ్వడం అదేవిధంగా భక్తులకు అన్నదానం చేయడం పూ- ర్వజన్మ సుకృతమని అమ్మవారి దివ్య దర్శన భాగ్యం కలిగిందన్నారు అదేవిధంగా లోకం సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు రాష్ట్ర ప్రజలు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో లీలా కృష్ణ పిన్నమ్మ రేవూరి పార్వతమ్మ ఆమె కుమార్తెలు రాజేశ్వరమ్మ, రమాదేవి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీశ్రీశ్రీ వాసవి మాతకు ఘనంగా పూజలు

నిత్య అన్నదాన కార్యక్రమం....



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 29 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం నాడు పట్టణ ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యం లో మహా యజ్ఞం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం భక్తులు అమ్మవారి మొక్కును తీర్చుకున్నారు. అనంతరం దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూర

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో చందుర్తి మండల పరిధిలో చందుర్తి, కొత్తపేట, మల్యాల గ్రామాల్లో నూతన అంగన్వాడి భవన నిర్మాణాలకు 36 లక్షల ఈజిఎస్ నిధులు , చందుర్తి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరి గోడ నిర్మాణం కోసం 12 లక్షల 50 వేలు మంజూరు చేయడం జరిగింది..

# రోడ్డుపై నిలిచిన వర్షం నీళ్లు

ఇబ్బందులు వ్యాపారస్తులు



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబరు 29 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో పిరిస్తున్న వర్షాలకు ఇంద్ర గాంధీ చౌరస్తాలో భీమ్రాజు మీసేవ ముందు రోడ్డుపై వర్షం నీళ్ళు నిలిచి ఉండడంతో సంత వ్యాపారస్తులకు ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో మురుగునీరు తొలగించే చర్యలు చేపట్టాలని వ్యాపారస్తులు అధికారులను కోరుతున్నారు.

# సరస్వతీ దేవి అలంకారంలో బోయకొండ గంగమ్మ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహెూత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారిని సరస్వతి దేవి అలంకారంలో తీర్చిదిద్దారు ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో విశేష అభిషేకము సరస్వతి దేవి అలంకారం చేశారు మూలా నక్షత్రం కావడంతో ప్రత్యేకించి సరస్వతీ పూజ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురికి ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అక్షరాభ్యాసం చేశారు చౌడేపల్లి విజయవాణి సంస్థలు తిరుపతి వేణుగోపాల్ రెడ్డి సుగుణ మదనపల్లి బాలాజీ ఇండస్ట్రీస్ చౌడేపల్లి మిద్దిన్తి శంకరనారాయణ రాజేశ్వరమ్మ శిరీష రాధాకృష్ణ గాజుల పద్మావతమ్మ జమున నాగరాజా బెంగళూరు చక్రధర్ రాధిక చిత్తూరు అనిల్ కుమార్ అనూష బెంగళూరు కార్తీ తోని పుంగనూరు రెడ్డి రాధిక నాగేళ్ల దినేష్ చిత్తూరు వెంకట నాయుడు సురేఖ రాణి చిక్క మునిశెట్టి కుటుంబ సభ్యులు సరస్వతి అలంకారమునకు ఉభయ దారులుగా వ్యవహరించారు ఉభయదారుల ఆధ్వర్యంలో యాగశాల నందు వివిధ హెూమాలు నిర్వహించారు అనంతరం అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 23 వినతులు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కు 23 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 18 మంది నేరుగా వచ్చి సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందించగా, ఐదు మంది ఫోన్ ద్వారా సమస్యలు తెలిపారు. వినాయక సాగర్ లో పాడైన పరికరాలు మరమ్మత్తులు చేయించాలని, రవీంద్ర నగర్ లో ప్రజలకు త్రాగునీటి వసతి కల్పించాలని, పద్మావతి పార్క్ వద్ద అకతాయిలు మద్యం సేవిస్తున్నారని, వాహనాలు పార్క్ చేయకుండా దిమ్మెలు ఏర్పాటు చేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, భవానీ నగర్ నందు తెలుగు గంగ నీరు ఎక్కువ సమయం పంపిణీ చేయాలని, భవానీ నగర్ నందు ప్రమాదంగా ఉన్న కాలువపై బండలు వేయాలని, యాదవకాలని లో భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు చేయాలని, తిమ్మినాయుడు పాలెం లో భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అన్ని పిర్యాదులు ఆయా విభాగాల అధికారులకు పంపామని పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, ఏసిపిలు మూర్తి, మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి



- సమస్యలను విన్నవించుకున్న 56 మంది అర్జీదారులు
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ప్రజల ఫిర్యాదులను ప్రథమ ప్రాధాన్యతతో నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని, చట పరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఫిర్యాదిదారుల అర్జీలలోని వాస్తవికతను దృష్టిలో పెట్టుకొని వాటిని చట్టపరిధిలో నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు సమస్యలపై 56 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీశ్ నాయక్ , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్సీ అంటే నారాయణ..

## ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఉపాధ్యాయ శిక్షణ పొంది, ప్రభుత్వం నిర్వహించనున్న డీఎస్సీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు, తిరుపతి నారాయణ డిఎస్సీ కోచింగ్ సెంటర్ ఒక వరమని, ఎంతోమంది బీఈడీ డిఎడ్ లు చేసిన నిరుద్యోగులు నారాయణ డీఎస్సీ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ తీసుకుని ప్రభుత్వ నిర్వహించిన డీఎస్సీ లో నారాయణ డీఎస్సీ నిరుద్యోగులు , ఉద్యోగాలు సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా తిరుపతి కచ్చాపి ఆడిటోరియం నందు సోమవారం నారాయణ డీఎస్సీలో ఉద్యోగులు సాధించిన వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నారాయణ డిఎస్సీ కోచింగ్ సెంటర్ నందు అనుభవం ఉన్న ఫెకల్టీస్ ద్వారా నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించి పెద్ద ఎత్తున ఉద్యోగాలు సాధించడం అభినందనీయం అన్నారు. అలాగే మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్టమొదటి ఫైలు డీఎస్సీ నియామకలపై సంతకం పెట్టడం, అదేవిధంగా విద్యాశాఖ మంత్రి 150 రోజుల్లో డీఎస్సీ నిర్వహించి నియామక పత్రాలు అందించడం గొప్ప విషయం అన్నారు. నారాయణ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ తమ నారాయణ కోచింగ్ సెంటర్ నందు డీఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తన కోచింగ్ సెంటర్ నందు ఉపాధ్యాయ ఉద్యోగాలు కాకుండా, ఇతర కాంపిటేటివ్ పరీక్షలు కూడా కోచింగ్ ఇవ్వబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తి వేడు ఎమ్మెల్యే ఆదిమూలం, బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, నాయకులు పులిగోరు మురళీకృష్ణారెడ్డి. సురేంద్ర రెడ్డి, నారాయణ డీఎస్సీ స్టాఫ్, ఉద్యోగులు సాధించిన వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
30 సెప్టెంబర్2025


# ఇచ్చిన హామీలకు తప్పకుండా నెరవేరుస్తా

- ప్రతి హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- సీఎం చంద్రబాబు అనుభవంతోనే విద్యుత్ ఛార్జీల తగ్గింపు
- నవంబర్ నుంచి యూనిట్ విద్యుత్‌పై 13 పైసలు తగ్గింపు
- విద్యుత్ శాఖను జగన్ ఆదాయ వనరుగా మార్చుకున్నారు
- వైసీపీ ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచింది
- మీడియా సమావేశంలో విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (అద్దంకి) :** అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారం మోపిందని, ఆ భారాన్ని కూటమి ప్రభుత్వం తగ్గిస్తోందని చెప్పారు. నవంబర్ నెల నుంచి ప్రతి యూనిట్‌పై 13 పైసలు తగ్గిస్తున్నామని, రానున్న రోజుల్లోనూ మరింత భారం లేకుండా చేస్తామని అన్నారు. ఆదివారం అమరావతి లోని క్యాంపు కార్యాలయంలో గొట్టిపాటి రవికుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ...'జగన్ ప్రభుత్వం 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచింది. 2019లో తెలుగు దేశం ప్రభుత్వం దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు తీర్చిదిద్దారు. కానీ జగన్ వచ్చాక 5 ఏళ్లలో విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారు. రూ. 1.25 లక్షల కోట్ల మేర అప్పులు ఊబిలోకి నెట్టారు' అని మంత్రి వివరించారు.

## సీఎం చంద్రబాబు అనుభవంతోనే విద్యుత్ వ్యవస్థలో సంస్కరణలు

5 ఏళ్లు సీఎంగా ఉండి జెన్కో, ట్రాన్స్‌కో వ్యవస్థలను జగన్ నాశనం చేశారు. వీటీపీఎస్, కృష్ణపట్నంలో విద్యుత్ తయారు చేసుకునే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. బయటి రాష్ట్రాల నుంచి ఎక్కువ ఖర్చు చేసి విద్యుత్ కొనుగోలు చేశారు. 2019కు ముందు రెన్యువబుల్ ఎనర్జీలో ఏపీ ముందుంది. 7 నుంచి 9 వేల మెగావాట్లపై చిలుకు విద్యుత్ ఉత్పత్తి చేశాం. కానీ జగన్ వచ్చాక కక్ష సాధింపులతో పీపీఏలు రద్దు చేశారు. ఒప్పందం చేసుకున్న విద్యుత్‌ను వాడకపోవడంతో రూ. 9 వేలకోట్లు ఆ సంస్థలకు అప్పనంగా చెల్లించాల్సి వచ్చింది. ఆ భారమంతా ప్రజలపైనే పడింది. కేంద్రం ఇచ్చే రాయితీ పథకాలను కూడా వినియోగించుకోలేదు. వీటీపీఎస్ కు బొగ్గు సరఫరా చేసి నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేయాలని 70 శాతం వినియోగంలోకి తెచ్చాం. 90 శాతం మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రయత్నం చేస్తాం. కృష్ణపట్నం, కడపలోని ప్లాంట్లను కూడా వినియోగంలోకి తెస్తాం. విద్యుత్ కొనుగోలు తగ్గించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యం. గత ప్రభుత్వంలో 17 శాతం పైన ఉండే షార్ట్ టర్మ్ విద్యుత్ కొనుగోలును 6.8 శాతానికి తగ్గించాం. శ్వాపింగ్ విధానం ద్వారా అవసరమైనప్పుడు మాత్రమే రాజస్థాన్, హర్యాన రాష్ట్రాల నుంచి పవర్ తీసుకుంటున్నాం. విద్యుత్ రంగంలో సీఎం చంద్రబాబుకు అపారమైన అనుభవం ఉంది. దేశంలో మొదటిసారి సంస్కరణలు తెచ్చిన వ్యక్తి సీఎం చంద్రబాబు' అని గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

## 20 లక్షల సోలార్ రూఫ్‌టాప్ లు ఏర్పాటు లక్ష్యం

రాష్ట్రంలో పీఎం సూర్యఘర్ పథకం కింద 20 లక్షల రూఫ్‌టాప్ ఏర్పాటు లక్ష్యాన్ని సీఎం చంద్రబాబు విధించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం ఇచ్చే రాయితీ కాకుండా బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 వేల సబ్సీడీ ఇస్తుంది. పీఎం కుసుమ్ కింద 12 కేవీ లైన్స్ నుంచే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను పగటి పూటే ఇస్తున్నాం. పెద్ద ఎత్తున సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నాం. జెన్ కో నుంచి ట్రాన్స్‌కో లైన్స్, ఉత్పత్తి చేపట్టాం. 400 కేవీ, 200 కేవీ, 33/11కేవీ విద్యుత్ స్టేషన్లు నిర్మిస్తున్నాం. ప్రతి ఏటా 6 నుంచి 8 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతోంది. దానికి అనుగుణంగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉత్పత్తి, సరఫరా చేస్తున్నాం.' అని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

## గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్ శాఖను ఆదాయ వనరుగా మార్చుకుంది

రాష్ట్రంతో పాటు అమరావతి రాజధాని భవిష్యత్‌ను దృష్టిపెట్టుకుని సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. రాయల సీమలో విండ్, సోలార్ పవర్‌కు అనుకూల పరిస్థితులు ఉన్నాయి. బ్యాటరీ స్టోరేజీకి BESS కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పగటిపూట విద్యుత్ ఉత్పత్తి చేసి బ్యాటరీల ద్వారా నిల్వ చేసి రాత్రిపూట పీక్ సమయాల్లో వినియోగించుకునే అవకాశం ఉంది. వీటి ఏర్పాటుకు సంబంధించి టెండర్లు కూడా పూర్తయ్యాయి. పీ ఎస్ పీ లకు ప్రకాశం జిల్లాలో టెండర్లు కూడా పిలిచాం. గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను ఆదాయ వనరుగా మార్చుకుంది' అని మంత్రి విమర్శలు చేశారు.

## ఛార్జీల తగ్గింపుతో చిరువ్యాపారులకు మేలు

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న 2021-22లో రూ. 3 వేల కోట్లు, 2022-23లో రూ. 6,073 కోట్లు, 2023-24లో ప్రొవిజనల్ కలెక్షన్ అంటూ రూ. 9,300 కోట్లు భారం వేశారు. ప్రతి యూనిట్‌పై అదనంగా 40 పైసలు భారం వేశారు. మొత్తం మీద ఐదేళ్లలో ప్రజల నెత్తిన రూ. 18 వేల కోట్లకు పైగా విద్యుత్ భారం మోపారు. ప్రస్తుతం ట్రూడౌన్ ద్వారా 13 పైసలు తగ్గించాం. 2019లో మేం దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ ఉంచాం. కానీ జగన్ దిగిపోయే నాటికి విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారు. విపరీతమైన భారాలు వేశారు. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నా రాజస్థాన్ నుంచి 9 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేశారు. ఇవన్నీ బిల్లుల రూపంలో ప్రజలపై భారం పడింది. ఇష్టానుసారంగా విద్యుత్ కొనుగోలుపై ఖర్చు చేశారు. గత ప్రభుత్వం విధించిన ట్రూ అప్ ఛార్జీలతో చిన్న పరిశ్రమలదారులు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రతి 10 రోజులకు ఒకసారి సీఎం చంద్రబాబు విద్యుత్ శాఖపై సమీక్ష చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఛార్జీల భారం తగ్గుతుంది. ఈ తగ్గింపులు ప్రజలకు భారం లేకుండా చేయడంతో పాటు పరిశ్రమల రాకకు ఊతమిస్తాయి' అని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

# డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలంటూ అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసైనికులతో కలిసి కొబ్బరి కాయలు సోమవారం మధ్యాహ్నం కొట్టారు. పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్ తో గత ఐదు రోజులుగా బాధపడుతుండటంతో శ్రీవారికి ఎమ్మెల్యే నేతృత్వంలో జనసైనికులు మొక్కులు చెల్లించుకున్నారు. పవన్ కళ్యాణ్ త్వరగా కొలుకుని ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో యధాతథంగా పాల్గొనే శక్తి ఆయనకు ఇవ్వాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఓజి సినిమా సూపర్ సక్సెస్ అయ్యిందని ఆయన చెప్పారు. పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారని ఆయన తెలిపారు. శ్రీవారి ఆశిశ్శులతో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, బండ్ల లక్ష్మీపతి, హరిశంకర్, కెఎంకే లోకేష్, దినేష్ జైన్, ఆముదాల వెంకటేష్, రమేష్



నాయుడు, బాలిశెట్టి కిషోర్, గంగమ్మ గుడి పాలకమండలి సభ్యులు మాధవీలత, రుద్ర కిషోర్, చందు, కిషోర్, మ-ునస్వామి, కొండా రాజమోహన్, సుమన్, శిరీషా, రాధ తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



- తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ
- బతుకమ్మ మహిళా శక్తిని చాటుతుంది
- దుబాయ్ బతుకమ్మ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు ) :** జగిత్యాల (సెప్టెంబర్ 29) :తెలంగాణ సంస్కృతికి ప్రతీక, మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కొనియాడారు. గల్ఫ్ తెలంగాణ ఫోరం %+ఖీ% ఆధ్వర్యంలో శనివారం, దుబాయ్ లో బతుకమ్మ పండుగ సంబరాల్లో మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. తీరొక్క పూలను అందంగా పేర్చి, ఆటపాటలతో పూలనే పూజించే అపురూప వేడుక మన బతుకమ్మ పండగ ను దుబాయ్ లో జరుపుకోవడం సంతోషకరమన్నారు. మహిళలు భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా గౌరీ దేవికి పూజలు జరిపి బతుకమ్మ ఆట పాటలతో, కోలాటాల నృత్యాల నడుమ వేడుక ప్రాంగణం పులకించింది. రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలను ఖండాంతరాలను దాటిస్తూ అందరికి తెలిసేలా బతుకమ్మ పండుగ జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారధి చైర్పర్సన్ జి.వెన్నెల గద్దర్, జగిత్యాల మాజీ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి,అల్లూరి కృష్ణవేణి నిర్మల్, సత్యం గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ దుబాయ్ ఇంచార్జ్ ఆల్ట్రీష గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ బాల రాజు గౌడ్, సతీష్ కుమార్ లోస్త్ర, గాయకుడు అష్ట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ లారీల వల్ల జంగపల్లి కల్వర్టు సమస్యలు

## పనులు చేసింది ప్రజల కోసమా గ్రానైట్ లారీల కోసమా ?

### 24 గంటలు కాకముందే మళ్లీ సమస్య



**నేటి సాక్షి (గన్నేరువరం బుర్ర అంజయ్య గౌడ్ ):** ఇటీవల వర్షాల కారణంగా గన్నేరువరం మండలంలోని జంగపల్లి - హన్మజీపల్లి కల్వర్టు రోడ్డుపై నుండి వరద నీరు ప్రవహిస్తుంది. ఇటీవల గ్రానైట్ లారీలు రాత్రి వెళ్లడంతో రోడ్డు ధ్వంసమై గుంతలుగా ఏర్పడ్డాయి... ఆదివారం రోజు కాంగ్రెస్ నాయకులు మరమ్మతులు చేపట్టి పైపులు వేసి మట్టి పోసి ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా చూశారు.. సోమవారం బతుకమ్మ పండుగ రోజు గ్రానైట్ లారీ జంగపల్లి కల్వర్టుపై లారీ తో పాటు కుంగింది... పనులు చేసింది ప్రజల కోసమా గ్రానైట్ లారీల కోసమా? అని స్థానికులు ప్రయాణికులు మండిపడుతున్నారు.

# సరస్వతి రూపంలో దుర్గమాత

## లలితమాత ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**జగిత్యాల నేటి సాక్షి (పూరేళ్ళ బాపు) :** జగిత్యాల (సెప్టెంబర్ 29):జగిత్యాల రూరల్ మండలం పొలాస లోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయంలో శ్రీ లలితా పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాల్లో జయదుర్గ, వనదుర్గ, విజయదుర్గ, నవదుర్గ, శివదుర్గ, చందయ్యాపల్లెలోని శ్రీ నవ దుర్గ, చిన్నాపూర్, బుగ్గారం నవ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు సోమవారం సరస్వతి దేవి రూపంలోదుర్గామాత భక్తులకు దర్శనం ఇచ్చారు. పొలాస లలితమాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత రోజుకో రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తుండగా భక్తులు, మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దుర్గామాత మంటపాల్లో సోమవారం వేదపండితులచే విద్యార్థులకు సామూహిక సరస్వతి పూజలు నిర్వహించారు. జగిత్యాలలోని అష్టలక్ష్మి సాయంత్రం మహాదేవునికి రుద్రాభిషేకం, బిల్వవర్చన నక్షత్ర హారతి ఇవ్వగా మహిళలు, భవానీ దీక్ష స్వాములతో ,భక్తులతో అమ్మవారు మండపాలు కిటకిటలాడాయి. సప్త హారతులతో ఆలయ ప్రాంగణం భక్తుల కీర్తనలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# ఆరోగ్య అవగాహన సదస్సు

## NSS ప్రోగ్రాం ఆఫీసర్ డి. మధు ఆధ్వర్యంలో



**నేటిసాక్షి, చేర్యాల:** చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు NSS ప్రోగ్రాం ఆఫీసర్ డి. మధు ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లిలో చేపట్టిన 7 రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఈరోజు పరిశుభ్రమైన ఆరోగ్య అలవాట్ల సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగింది. స్థానిక వైద్య సిబ్బంది తమ అమూల్యమైన ఆరోగ్య సంరక్షణ విషయాలను పిల్లలతో పాలుపంచుకోవడం జరిగింది. ఆరోగ్యం మరియు పరిశుభ్రత దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి ఎందుకంటే మనం పరిశుభ్రత అలవాట్లను పాటించడం వలన అంటువ్యాధులు మరియు వ్యాధులను నివారించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. పేలవమైన పరిశుభ్రత వల్ల అభిసారం, ఫ్లూ మరియు చర్మ వ్యాధులు వంటి అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వ్యక్తిగత పరిశుభ్రత అనగా చేతుల పరిశుభ్రత ,నోటి పరిశుభ్రత,జుట్టు పరిశుభ్రత,గొల్ల పరిశుభ్రత, చెవులు మరియు ముక్కు పరిశుభ్రత మరియు దుస్తుల పరిశుభ్రత ఉంటాయి. వివిధ రకాల వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల మనం మంచి శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని నియంత్రించుకోవచ్చు మరియు మీ మొత్తం ఆరోగ్య భావాన్ని మెరుగుపరుస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాధాకిషన్,కళాశాల లెక్చరర్ శ్రీధర్ మరియు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.


# బ్రాహ్మణ సంక్షేమం దిశగా తన భవిష్యత్తు

- బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి
- రాష్ట్ర డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి శాలవతో సత్కారం
- సత్కరించిన బీసీ సంఘ నాయకులు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బ్రాహ్మణ సంక్షేమం దిశగా తన భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి పేర్కొన్నారు. ఆయనకు ఇటీవల బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి దక్కటంపై పట్టణంలోని పలువురు సోమవారం తనను కలిసి అభినందనలు తెలుపుతూ దుశ్యాలువ కప్పి పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇన్చార్జి అధ్యక్షుడు బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ పదవులు లేనప్పుడే ప్రజా సమస్యలపై పోరాడిన నేతగా దుర్గాప్రసాద్ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు డైరెక్టర్ గా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారని ఆశించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ప్రత్తిపాటి రాజశేఖర్ మాట్లాడుతూ బ్రాహ్మణుల్లో అందరిని ఐక్యపరుస్తూ వారి అభ్యున్నతకు కృషి చేయాలని దుర్గాప్రసాద్ ను కోరారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నేతలు శివపురం సుబ్రహ్మణ్యం, ఎ.లక్ష్మీనారాయణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మారం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటా




## ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (చీరాల) :** రైతులకు ఎల్లపుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.చీరాల మండలం బోయినవారిపాలెం లో తోటవారిపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ పంపింగ్ స్కిం ద్వారా పంట పొలాలకు నీటిని మోటర్ల ద్వారా అందించేందుకు బటన్ లు నొక్కి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. అనంతరం రైతులతో ఎమ్మెల్యే మద్దులూరి కొండయ్యగారు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కిం లను మూత వేసి రైతులను తీవ్ర సంక్షోభంలో నెట్టివేసాడని, సీఎం చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి లిఫ్ట్ ఇరిగేషన్ స్కిం లను ప్రారంభిస్తూ రైతులకు అండగా ఉంటున్నారని చీరాల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రామిస్తానని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# కేసు నమోదైనా చర్యలు తీసుకోవడం లేదు

- జగిత్యాల రూరల్ ఎస్సై పై డీజిపికి భాధితుడి పిర్యాదు

**నేటి సాక్షి ( పూరెళ్ల బాపు )జగిత్యాల :** జగిత్యాల (సెప్టెంబర్ 29): ఒక కేసు విషయంలో జగిత్యాల రూరల్ ఎస్సై పట్టించుకోవడం లేదంటూ డీజిపి కి భాధితుడు పిర్యాదు చేసిన సంఘటన ఆలస్యంగా తెలిసింది. గంగయ్య పిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.జగిత్యాల రూరల్ మండలం గూట్రాజూపల్లికి చెందిన కళ్లెపెల్లి గంగయ్య అనే దళితుడికి ఆనంతారం గ్రామ శివారులో 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వం భూమి కేటాయించగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను.అయితే మా గ్రామానికి ఒక రాజకీయ నాయకుడి ప్రొదబ్లమ్ తో కొందరు దళితులు అట్టి భూమిని సాగు చేయానియకుండా అడ్డుకుంటున్నారని ఈ విషయమై 2021 లో జగిత్యాల రూరల్ పోలీసులకు పిర్యాదు చేయగా 7 గురు వ్యక్తులపై కేసు నమోదయిందని, కానీ వారిని రిమండు, బైండొవర్ కానీ ఇప్పటివరకు చేయలేదన్నాడు. 4ఏళ్లుగా తిరుగుతున్న రాజకీయ నాయకుడి అండతో రూరల్ పోలీసులు కేసు విషయమై పట్టించుకోవడం లేదన్నారు.వారి బెదిరింపులకు


INWARD
24 SEP 2025
9951102077

బయపడి భూమి సాగు చేయడం లేదన్నారు.గత ఆరు నెలలుగా ఏడుగురిని రిమాండ్, భూమి సాగు చేసుకోవడానికి సహాయం చేయాలనీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జగిత్యాల డీఎస్పీలకు విన్నవించడంతో జగిత్యాల రూరల్ ఎస్సైకి ఉన్నతధికారులు చెప్పగా తాను పలుమార్లు ప్రస్తుత జగిత్యాల రూరల్ ఎస్సైని కలిసిన పట్టించుకోక పోవడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తునడన్నారు. ఎస్పీ, డీఎస్పీ లు చెప్పిన ఎస్సై కేసు విషయమై చర్యలు తీసుకోకపోవడంతో గత్యంతరంలేని పరిస్థితిలో దళితుడిగా నిస్సహాయ స్థితిలో రాష్ట్ర డీజిపి ని కలిసి వారిపై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయడమే కాకుండా ప్రాణాలకు రక్షణ కల్పించాలని వేడుకున్నానని పిర్యాదులో గంగయ్య తెలిపారు.నన్ను చంపిన పర్వాలేదని వర్షాకాలంలో అట్టి భూమిని సాగుచేసి వరి నాటు వేయగా కేసులో ఉన్నవారే వరి పంటకు గడ్డి మందు కొట్టి, పంట నష్టపరిచిన ఎలాగూ రూరల్ ఎస్సై వారిపై చర్యలు తీసుకోరని పిర్యాదు సైతం చేయలేదని గంగయ్య పిర్యాదులో వాపోయాడుఏడుగురిని కేసు ప్రకారం చర్యలు గైకొని, మళ్ళీ నా పంట, నా జోలికి రాకుండా చూడడంతో పాటు ప్రాణాపాయం నుండి రక్షించి న్యాయం చేయాలని డీజిపిని వేడుకున్నానన్నారు.

# అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం పిలుపు



- మాలమహానాడు మరిపెడ మండల అధ్యక్షులుగా పులి ప్రవీణ్.
- ప్రధాన కార్యదర్శి గా.నిరుడు ఉప్పలయ్య

**నేటి సాక్షి మహబూబాబా ద్ (బి. ఆర్. నాయక్) సెప్టెంబర్ 29 :**ఈరోజు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, గండమళ్ళ చెన్నయ్య సారథ్యంలో రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు ఆదేశాలతో జిల్లా ఇంచార్జ్ మాదరి ప్రశాంత్ ఆధ్వర్యంలో మరిపెడ మండల కమిటీని నియమించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మాల మహానాడు అనేది రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం మరియు రాజ్యాంగాన్ని రక్షించడానికి ఈ సంఘాలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేసినటువంటి ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ బద్దంగా జరగలేదని,దీన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత అత్యున్నత సుప్రీం కోర్టు న్యాయస్థానం ఎస్సీ సామాజిక వర్గంలో ఉన్నటువంటి 59 ఉపకులాలాల్లో... వెనుకబడిన వర్గాలను గుర్తించి వారికి ప్రత్యేకంగా న్యాయం చేయాలనీ మాత్రమే సూచించిందని తెలపరిచారు.రాష్టంలో ఉద్యోగ నియామకాలలో ప్రస్తుతం ఉన్నటువంటి రోషన్ విధానాన్ని పక్షపాతంగా మాల జాతిని అణిచివేయాలని దురుద్దేశంతో రోస్టర్ పాయింట్లను కేటాయించారని, ఇట్టి రోస్టర్ విధానం వల్ల మాలలకు ఉపకులాలలు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తధానంతరం మండల అధ్యక్షులుగా ,పులి ప్రవీణ్ ప్రధానకార్యదర్శిగా నిరుడు ఉప్పలయ్య గారిని నియమించడం జరిగింది.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుర్రాల లింగన్న,సలవధి పాండు,గుండాల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఉత్సవాల కోసం గ్రామంలో శుభ్రతా పనులు




**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలం, దాచారం గ్రామంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక శుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు. టెంపుల్ నుండి చెక్ డ్యామ్ సాగర్ వరకు, ఓల్డ్ స్కూల్ నుండి నల్లాల బావి వరకు జేసీబీ సహాయంతో సర్కార్ చెట్లు తొలగింపు, డోజర్ సహాయంతో రోడ్డు ఇరువైపుల గడ్డి తొలగింపు పనులు నిర్వహించారు.అదేవిధంగా గ్రామంలో త్రాగునీటి సరఫరా, కరెంట్ పోల్లపై వీధి దీపాల అమరిక, డ్రైనేజీపై బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజల తరపున బైరా సంతోష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు




**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 29 :**నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యం లో సోమవారం నాడు ప్రాథమిక ఆరోగ్యం సిబ్బంది ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ ఈ బతుకమ్మ వేడుకలో ధన్వాడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాలాజీ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకరణలో దుర్గామాత అమ్మవారు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 29 :**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ స్థానంలో సోమవారం దుర్గామాత అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గత కొన్ని రోజులుగా దేవస్థానంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు పలు అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా సరస్వతి అలంకరణలో దర్శనం ఇచ్చిన దుర్గామాత అమ్మవారికి అర్చకుడు తరిమల హరిశంకర శర్మ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కల్వ కన్నయ్య శెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి, వి హెచ్ పి జిల్లా మాజీ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్య, యువజన సంఘం అధ్యక్షుడు దోమ హరికాంత్ లతోపాటు స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సరస్వతీ దేవిగా కొలువుతీరిన కన్యకా పరమేశ్వరి



**నేటి సాక్షిన్యూస్ చౌడేపల్లి :** మండల కేంద్రమైన చౌడేపల్లి బజారు వీధిలో గల కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని చదువుల తల్లి సరస్వతి దేవిగా అలంకరించారు సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయాన్నే వేద పండితులచే పంచామృత అభిషేకము అనంతరం సరస్వతి అలంకారము నిర్వహించారు పట్టణం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు మూలా నక్షత్రంలో అమ్మవారి అలంకరణ అద్భుతంగా ఉన్నట్టు భక్తులు మోకరిల్లి అమ్మవారికి ముడుపులు చెల్లించారు సాయంత్రం భక్తులకు అల్పాహార వినియోగం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
30 సెప్టెంబర్2025


# అశోక్‌నగర్ లో అమ్మవారి విగ్రహ ఏర్పాటు

- అశోక్‌నగర్ లో అమ్మవారి విగ్రహ ఏర్పాటుకు రూ.30వేల విరాళం రాజ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన అశోక్‌నగర్ వాసులు....



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 29 :** శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నారాయణపేట పట్టణంలోని అశోక్‌నగర్ లో నెలకొల్పిన అమ్మవారి మండపంలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు మాట్లాడుతూ అశోక్‌నగర్ లో మహిళలు గత కొన్నేళ్లుగా శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరం అమ్మవారి విగ్రహాన్ని ఇప్పించాలని, మండపం వద్ద జరిగే అన్నదానానికి సహకరించాలని కోరుతూ పలువురు మహిళలు రాజ్ కుమార్ రెడ్డిని కలిసి కోరడం జరిగిందని, కోరిన వెంటనే అమ్మవారి విగ్రహంతో పాటు అన్నదానానికి రూ.30వేలను అందజేశారని గుర్తు చేశారు. అమ్మవారి విగ్రహాన్ని ఇప్పించడంతో పాటు అన్నదానానికి సహకరించిన రాజ్ కుమార్ రెడ్డికి, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అడిగిన వెంటనే కాదనకుండా ముందుకు వచ్చి సహాయం చేసిన రాజ్ కుమార్ రెడ్డి సల్లంగ ఉండాలని మహిళలు దీవెనలు ఇచ్చారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అమ్మవారి పూజా కార్యక్రమాలకు హాజరయ్యామని తెలిపారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అంతకుముందు మండప నిర్వాహకులు ఫౌండేషన్ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధు-సూదన రెడ్డి, హన్మంతు ముదిరాజ్, ఎం.సంతోష్, శివరాజ్, వై.సంతోష్, నర్సింహనాయుడు, అశోక్ బసుదే, మహిళలు పాల్గొన్నారు.

# ఏ ఎల్ పి ఇండస్ట్రీస్, పాలిమర్ పార్క్ కంపెనీ ప్రారంభోత్సవం



- ఏ ఎల్ పి ఇండస్ట్రీస్, పాలిమర్ పార్క్ కంపెనీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- హాజరైన పంజాబ్ మాజీ ఉపముఖ్యమంత్రి, రాజస్థాన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇన్చార్జ్ గురుదాస్ పూర్ ఎంపీ సుఖ్జిందర్ సింగ్ రాంధావా

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 29 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని పోలేపల్లి సేజ్ లో సోమవారం జరిగిన ఏ ఎల్ పి ఇండస్ట్రీస్, పాలిమర్ పార్కు కంపెనీ ప్రారంభోత్సవంలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, రాజస్థాన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఇంచార్జ్ గురుదాస్ పూర్ ఎంపీ సుఖ్జిందర్ సింగ్ రాందావా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డిలతో కలిసి ఆయనకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనతో సాటి ఎమ్మెల్యేలతో చర్చించారు.

# నూతన రామాలయ నిర్మాణానికి భూమి పూజ





- నూతన రామాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన మాండ్రా దంపతులు.

ఎమ్మెల్యే. గిత్త. జయసూర్య

- దేవదాయ శాఖ 46 లక్షల తో నిర్మాణం- మాండ్రా, గిత్త.
- అల్లూరు గ్రామంలో 61 లక్షలతో పైప్ లైన్ నిర్మాణ పనులకు శ్రీకారం..

**నేటి సాక్షి:నందికొట్కూరు,సెప్టెంబర్ 29 :** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలంలోని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జై సూర్య నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ల స్వగ్రామమైన అల్లూరులో ప్రజలకు దసరా కానుకగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు,ప్రారంభోత్సవాలు ఘనంగా జరిగాయి. సోమవారం అల్లూరు గ్రామంలోని పాత రామా దేవాలయం స్థానంలో నూతన రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సతీమణి మాండ్ర ఉమాదేవిలు సోమవారం గ్రామ ప్రజల సమస్య లు నూతన రామాలయం నిర్మాణానికి మంత్రోచ్ఛరణ ల మధ్య భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి గిత్త, మాండ్ర లు మాట్లాడుతూ రాష్ట్ర దేవదాయ శాఖ అల్లూరు గ్రామంలో నిర్మాణం చేపట్టే నూతన రామాలయానికి 46 లక్షల నిధులను విడుదల చేసిందని వారు తెలిపారు. అలాగే గ్రామంలో 60 -70 సంవత్సరాల క్రితం వేసిన పైపులైన్ల శిథిలావస్థకు చేరుకోవడంతో నూతనంగా పైపులైన్ల నిర్మాణానికి జిల్లా మైనింగ్ ఫండ్ ద్వారా 61 లక్షలు మంజూరవడంతో ఈ నిర్మాణ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. అలాగే గ్రామంలో గత ప్రభుత్వ హాయంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన వివిధ కార్యాలయాల నిర్మాణాలు మధ్యలోనే అసంపూర్తిగా నిలిపివేయడంతో నేడు ఆ పనులను పూర్తి చేసి న ఆరోగ్య ప్రాథమిక ఉప కేంద్రం రూ 21 లక్షల నిధులతో నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రం రూ 21 లక్షల తో నిర్మించిన కార్యాలయమును, సచివాలయానికి రూ 46 లక్షల ప్రభుత్వ నిధులతో వీటిని పూర్తి చేసి ప్రజల సౌకర్యం కోసం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరు గ్రామంలో దసరా కానుకగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలతో గ్రామంలో సందడి నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనిదేల పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, దేవదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి లకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి లు గ్రామ అభివృద్ధికి నిధులు విడుదల చేసి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న నాగ లక్ష్మయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్,పాములపాడు టిడిపి సీనియర్ నాయకులు చెల్లె హరినాద్ రెడ్డి, శంకర స్వామి,బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్,కొత్తపల్లి మండల కన్వీనర్ లింగ స్వామి గౌడ్, నారపురెడ్డి, పగి డ్యాల మండల కన్వీనర్ పలుచని మహేశ్వర్ రెడ్డి మిడుతూరు మండల కన్వీనర్ ఖాతా రమేశ్వర్ రెడ్డి తలముడిపి శివ రామిరెడ్డి జూపాడుబంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి,జిల్లా నాయకులు గిరీశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు సున్నంపల్లి శ్రీనివాసులు, పాల బాబు, అల్లూరు రవీంద్రనాయుడు, కౌన్సిలర్లు మొల్ల జాకీర్,గుంజుపల్లి భాస్కర్ రెడ్డి,ఉండవెల్లి ధర్మారెడ్డి, కొణిదెల హరిశ్వర్ రెడ్డి, పోలీస్ రంగస్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోయిరా బతుకమ్మ... మల్లొచ్చే యేడాది మళ్లీ రావమ్మా

### లింగంపేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు...



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** పోయిరా బతుకమ్మ.... మల్ల అచ్చే ఏడాది మళ్లీ రావమ్మా... అంటూ మహిళలు సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. చందుర్తి మండలంతో పాటు వివిధ గ్రామాలలో తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. గ్రామాలలో మహిళలు రంగు రంగుల పూలు గునుగు, తంగేడు ,పట్టుకుచ్చు, బంతి, చామంతి పూలతో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో పేర్చి మొదట వివిధ కూడళ్ల వద్ద బతుకమ్మను ఆడారు. అనంతరం చెరువుల వద్ద, బతుకమ్మ తెప్ప వద్దకు బారులు తీరి నీటితో పాటు తెప్పలో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయిరా గౌరమ్మ పోయిరా అంటూ పాటలు పాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. అంతకుముందు వారి ఇండ్లలో గౌరీ దేవిని పూజించిన ఆడపడుచులు పసుపు కుంకుమలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. సనాతనంగా వస్తున్న సాంప్రదాయంలో భాగంగా నిమజ్జనానికి తమ వెంట తెచ్చుకున్న పిండి పదార్థాలను ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు. యువతుల దాండియా, కోలాటాలు, బతుకమ్మ పాటలతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# పేదలకు అన్నదానం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** పద్మభూషణ్ రాజశ్రీ బిర్లా పుట్టినరోజులు పురస్కరించుకొని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ పిసి రాయల్ మాట్లాడుతూ ఆదిత్య బిర్లా గ్రూప్ వ్యవస్థకు డైరెక్టర్లు ఉన్న రాజశ్రీ పేదలకు విద్య వైద్యాన్ని దగ్గర చేసేందుకు కొట్లాది రూపాయలు వెచ్చిస్తుందన్నారు. కుమార మంగళం బిర్లా చైర్మన్గా ఉన్న ఆదిత్య బిర్లా సంస్థ 48 దేశాలలో 60 శాతానికి మించి వ్యాపారాలు సాగిస్తుందన్నారు. ఆ సంస్థలో సుమారు రెండు లక్షల మంది పైగా ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. పారిశ్రామికులైన బిర్లా కుటుంబం కోట్లాది రూపాయల వెచ్చించి నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా ఉంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత సేవా కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం సుమారు 1000 మందికి పైగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, సామంచి శ్రీనివాస్, బండి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 15 అడుగుల ఎత్తైన బతుకమ్మ

### నవదుర్గా యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో



**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి) :** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని అమీనా బాద్ గ్రామంలో సీతయ్య నగర్ ఘనంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం బతుకమ్మ ఆఖరు రోజు సందర్భంగా నవ దుర్గా యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో 70క్వింటాలతో రకరకాల పూలతో 15 అడుగుల ఎత్తైన భారీ బతుకమ్మను సిద్ధం చేసి బతుకమ్మను ప్రతిష్టించి దుర్గా మాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆనంతరం గ్రామంలో ఆయా విధుల గుండా బతుకమ్మ పాటలతో ఊరేగింపు నిర్వహించారు.బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు. కోలాటాలు,బతుకమ్మ పాటలతో మార్మోగింది. ఆనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ ఫ్రెండ్స్ సభ్యులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## గన్నేరువరం మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం సోమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని మహిళలు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి తీసుకవచ్చారు. ఆటా పాటలు, కోలాట, దాండియా నృత్యాలతో యువతీ యువకులు ప్రజలు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మి - లక్ష్మణ్ మాజీ వైస్ ఎంపీపీ న్యాత స్వప్న సుధాకర్, నాయకులు పుల్లెల సాయి కృష్ణ పుల్లెల శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### ఒడి బియ్యం సమర్పించిన భక్తులు



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలం లోని చర్లపల్లి గ్రామంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. గత 25 సంవత్సరాల నుండి గ్రామంలోని యువకులు 'దుర్గా దేవి సేవా సమితి' ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ప్రత్యేక ఆకర్షణగా మండపాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించడం విశేషం. నిత్య పూజలు అందుకుంటున్న అమ్మవారు సోమవారం ఎనిమిదో రోజు మూలా నక్షత్రం ఆశ్వయుజ శుద్ధ మహా సప్తమి చదువుల తల్లి సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మలగన్న అమ్మవారి కృపను పొందేందుకు ఒడి బియ్యం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ నెల 22న ఉత్సవాలు ప్రారంభం కాగా నవరాత్రులు ఎప్పటిలా తొమ్మిది రోజులు కాకుండా పది రోజులు జరిగి చివరి పదకొండవ రోజు విజయ దశమితో ఉత్సవాలు ముగియనున్నాయి.

## కూసుమంచి కాంగ్రెస్ జడ్పీటీసీ అభ్యర్థి ఎవరు..?

### శీనన్న ఆశీర్వాదం ఎవరికి..?

### అరడజన్ మంది ఆశావహులు విధేయతకే తొలి ప్రాధాన్యత..?



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 29:** స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.. ఎన్నిక షెడ్యూల్ విడుదల అయింది.. పల్లెల్లో ఎన్నికల పండుగ వాతావరణం మొదలైంది .. రిజర్వేషన్ అనుకూలంగా ఉన్నవారు బిఫారం కోసం గంపెడు ఆశలు పెట్టుకున్నారు. . ఇక కూసుమంచి జడ్పిటిసి స్థానం ఎస్టి జనరల్ కావడంతో కాంగ్రెస్ పార్టీ నుండి ఆశావహుల సంఖ్య ఎక్కువ గానే ఉంది.. దానికి కారణం లేకపోలేదు .. ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎస్టి మహిళకు అవకాశం ఉండడంతో సాధారణంగానే పోటీ ఎక్కువగానే ఉంటుంది.. కొందరు నేతలు ప్రోటోకాల్ కోసం అయినా జడ్పిటిసి బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపిస్తున్నారని చర్చ. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ ప్రసన్నం చేసుకొనే పని పడ్డారు ఆశావహులు.. ఈ పోటీలో మాజీ ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్ (గోరిలాపాడు తండా), భానోత్ శ్రీను (డీలర్ ,రావిచెట్టు తండా) ,సెట్రామ్ నాయక్ (లోక్యతండ) , జర్పుల శ్రీనివాస్ నాయక్ (ఎర్రగడ్డ తండ ) , కొర్ర రమేష్ (రాజుపేట) వంటి నాయకులు పోటీకి సై అంటున్నట్లు ప్రచారం జరుగుతుంది.. అయితే వీరిలో ఎవరికి బీఫామ్ దక్కుతుందా అనేది కొంచెం ఉత్కంఠ కలిగిస్తుంది.. వీరికి ఆర్థిక బలం కూడా మెండుగా ఉండడంతో జడ్పిటిసి స్థానం ఎవరికి దక్కిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండతో గెలుపు నల్లేరుపై నడకనే.. ఇక మరోపక్క మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక మండల కమిటీనీ వేయడంతో ఆ కమిటీలోని సభ్యులు ఎవరి వైపు మొగ్గితే వారే జడ్పిటిసి అభ్యర్థిగా ఖరారు కావచ్చు. అయితే ఇక్కడే మరొక ట్విస్ట్ కూడా ఉంది.. గెలుపు గుర్రాన్ని గుర్తించేందుకు ఇంటిలిజెన్స్ రిపోర్టు , మంత్రి వ్యక్తిగత టీమ్ తో కూడా సర్వే నిర్వహించిన తరువాతే అభ్యర్థిపై ఒక అవగాహన వచ్చే అవకాశం ఉంది.. ఈ లోపు ఆశావహులు ఇటు మండల కమిటి , ఇంటిలిజెన్సీ అధికారులు ఎలాంటి రిపోర్ట్ ఇస్తారా అని గుండెను చేతిలో పెట్టుకొని ఉన్నారు.. అభ్యర్థి ఎంపికలో పారదర్శకత ఉండేలా చూడాలని , అభ్యర్థుల స్థితిగతులు , ప్రజల్లో వారికి ఉన్న పేరు ఆధారంగానే అభ్యర్థి ఎన్నిక ఉంటుందని ఇప్పటికే కాంగ్రెస్ క్యాడర్ కు మంత్రి పొంగులేటి చెప్పకనే చెప్పారు. చూడాలి శీనన్న ఆశీర్వాదం ఎవరికి దక్కుతుంది అనేది మరి కొన్ని రోజుల్లోనే తెలియనుంది..

## హనుమంత, గజవాహనాలపై శ్రీహరి వైభవం

- కన్నుల పండువుగా స్నపన తిరుమంజన సేవ
- అలరించిన కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- శ్రీవారిపై భక్తితో సారె సమర్పించిన చంద్రగిరి భక్తులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజైన సోమవారం ఉదయం 7 నుంచి 10.30 గంటల వరకు హనుమంత వాహనంపైన, రాత్రి 7 నుంచి 10.30 గంటల వరకు గజవాహనంపైన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారు కొలువుదీరి గ్రామంలోని వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. హనుమంత, గజవాహన సేవలలో స్వామి వారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. హనుమంత, గజవాహనాలపై విహరించే స్వామిని దర్శించుకుంటే సుఖ సంతోషాలతో పాటు మోక్షం కలుగుతుందన్న నమ్మకంతో భక్తులు తరలివచ్చారు. వాహన సేవలకు ముందు వేద పాఠశాల పిల్లలు వేదపారాయణం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

### భక్తుల సారె సమర్పణ

చంద్రగిరి మండలం ఎ.రంగంపేట, కందులవారిపల్లి, చిన్నరామాపురం, రామిరెడ్డిపల్లి, కొటాల, ఐతేపల్లి, అగరాల, ఎం.కొంగరవారిపల్లి, కల్‌రోడ్డుపల్లి, పనబాకం పంచాయతీలకు చెందిన భక్తులు శ్రీవారిపై అపారమైన భక్తితో సారెను తీసుకువచ్చారు. సారె తెచ్చిన భక్తులను గ్రామ శివార్ల నుంచి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సాదరంగా స్వాగతం పలికి ఆలయంలో దర్శన ఏర్పాట్లు చేయించారు. అలాగే గజవాహనంకు తిరుపతి రూరల్ మండలం సి.గొల్లపల్లి, మల్లంగుంట, సి.మల్లవరం, గాంధీపురం అనంతరం అందరికీ దగ్గరుండి అల్పాహారం వడ్డించి ప్రతి ఒక్కరికీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. హనుమంత, గజ వాహనాల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. దేవతా మూర్తుల కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### వైభవంగా వసంతోత్సవాలు

బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వివిధ రకాల వాహనాలపై కొలువుదీరి భక్తులను కటాక్షిస్తూ అలసిన స్వామి, అమ్మవార్లను సంతోష పరుస్తూ, స్వాంతన చేకూర్చడానికి నిర్వహించే వసంతోత్సవాన్ని సోమవారం సాయంత్రం 4గంటల నుంచి వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి తిరుచ్చిపై పుర వీధుల్లో ఊరేగిస్తూ చందనం కలిపిన నీళ్లతో మోతదారులతో పాటు ఉత్సవాలను నిర్వహించే ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు అందరూ చల్లుకున్నారు. వసంతోత్సవాల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి, లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలతో పాటు చెవిరెడ్డి రఘునాథరెడ్డి దంపతులు వున్నారు.

## డిజిటల్ బుక్ ఒక్క బ్రహ్మాస్ ఆయుధం



- అధికారం వచ్చాక డిజిటల్ బుక్ ఒక్క బ్రహ్మాస్ ఆయుధం:-టీ.నాగరాజు(వైసిపి మండల కన్వీనర్),
- సయ్యద్.ముర్తుజాఅలి(మండల కో ఆప్టెడ్ మెంబర్)

**నేటి సాక్షి పాములపాడు సెప్టెంబర్ 29 :** మండల కేంద్రమైన పాములపాడులో వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ తెలుగు.నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్- సయ్యద్.ముర్తుజాఅలి, చెలిమిల్ల గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో అందరు నాయకులు, కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ యాప్ ఒక బ్రహ్మాస్ ఆయుధం అని స్కానర్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తెలుగు నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్- సయ్యద్.ముర్తుజాఅలీ, చెలిమిళ్ళ గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసే అరాచకాల వలన వైస్సార్సీపీ ముఖ్య నాయకులపై మరియు కార్యకర్తల మీద పెట్టె తప్పుడు కేసులు, దాడులు ఈ డిజిటల్ బుక్ లో సేవ్ అవుతాయని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ప్రతిఒక్క కార్యకర్త ఈ డిజిటల్ బుక్ యాప్ ని డౌన్లోడ్ చేసుకొవాలని, అది అందరికీ రక్షణగా నిలుస్తుందన్నారు. కూటమి నాయకులు చేసే తాటాకు చప్పుళ్లకు బయపడేది లేదని అందరికి అండగ నిలుస్తామని కార్యకర్తలలో అత్మ విశ్వాసం, ధైర్యాన్ని నింపడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైసీపీ నేతలపై, కార్యకర్తలపై జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలు, మర్డర్లు, కక్షపూరిత చర్యలను అన్నింటిని రిజిస్టర్ చేసేందుకు రూపొందించిన డిజిటల్ బుక్ కోసం క్యూఆర్ కోడ్ ద్వార స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని కోరుతూ సోమవారం స్థానిక కార్యాలయంలో డిజిటల్ బుక్ లో నమోదు కొరకు రూపొందించిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కన పెట్టి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలపై దౌర్జన్యాలు, మర్డర్లు, కక్షసాధింపు చర్యలు, ఆస్తుల విధ్వంసం, ఆక్రమణలు, ఇలా అనేక అన్యాయాలకు తెరతీసిందని అన్నారు. ఇటువంటి చర్యలను కాలం మరచిపోవచ్చుని, జరిగిన అన్యాయాలను, అక్రమాలను మరచి పోకుండా బధ్రపరిచేందుకు వైఎస్సార్సీపీ అధినేత & మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను రూపొందించడం జరిగిందని, ఇవ్వబడిన క్యూర్ కోడ్ ను స్కాన్ చేసి అందులో జరిగిన అన్యాయాలను రిజిస్టర్ చేయాలని కోరడం జరిగిందన్నారు. కూటమి అధికారం లోకి వచ్చిన కాలంలో అధికారులు అన్యాయంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న చిన్న,చిన్న ఉద్యోగులను తొలగించడం జరుగుతుందని, ఇటువంటి వారు భవిష్యత్తులో జవాబు చెప్పకతప్పదని, మూల్యం చెల్లించక తప్పదని, వడ్డీతో సహా బదులు ఇవ్వాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో చెలిమిల్ల గ్రామ సర్పంచ్- చంద్రా రెడ్డి, వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు లింగాల అంబయ్య, జబ్బార్, పుల్లయ్య, శివలింగం, జంషీర్ భాష, ఇంతియాజ్, ఇబ్రాహీం, సురేష్, దరగయ్య, స్వామిదాసు, ఓబన్న, ఓబులారెడ్డి, చలమరెడ్డి, కృష్ణా రెడ్డి, రఘురామిరెడ్డి, బండి వెంకటేశ్వర్లు, నరసింహులు, చరణ్, కమలాకర్, యుగంధర్ రెడ్డి, బానుముక్కల గ్రామ మాజీ సర్పంచ్- జె.బాలు నాయక్, భానుముక్కుల మధు, ప్రభాకర్, లింగ స్వామి, కృపాకర్, రఘురాం రెడ్డి, శేషులు, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు





- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు
- అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు
- గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి

**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 29:** మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. "ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి" అని అన్నారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు" అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
30 సెప్టెంబర్2025


# అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు

- నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధికి వివిధ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు... గిత్త.
- జలకనూరు చెరువుకు పడ్డ గండి పూడ్చివేతకు 43 లక్షలు నిధులు మంజూరు.
- నందికొట్కూరుం పగిడ్యాల రోడ్డుకు త్వరలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చే భూమి పూజ.



**నేటి సాక్షి నందికొట్కూర్, సెప్టెంబర్: 29 :** నంద్యాల జిల్లా నందికొట్కూర్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి వివిధ పనుల నిమిత్తం నిధులను మంజూరు చేసిందని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య సోమవారం తెలిపారు. నందికొట్కూరు పట్టణంలో ప్రజలు చిరకాలంగా ఎదురుచూస్తున్న డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూ 3 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే మిడుతూరు మండలంలోని జలకనూరు చెరువుకు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గండి పడిందని గండి పూడ్చివేతకు ప్రభుత్వము రూ 46 లక్షల నిధులను మంజూరు చేసిందని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని నందికొట్కూరు నుండి మండల కేంద్రమైన పగిడ్యాల వెళ్లే రహదారి అధ్వాన పరిస్థితుల్లో ఉండేదని దాని స్థానంలో నూతన రహదారి నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చే త్వరలోనే భూమి పూజ కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభింపజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి,ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి,పగి డ్యాల మండల కన్వీనర్ పలుచా ని మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గుంజుపల్లి భాస్కర్ రెడ్డి,మొల్ల జాకీర్, షేక్ జమీల్, ధర్మారెడ్డి, మిడతూర్ ఖాతా రమేశ్ రెడ్డి, తలముడిపి శివరామిరెడ్డి,నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే



- వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్ద కే స్మార్ట్ కార్డులు, రేషన్ సరుకులు.

**నేటి సాక్షి నందికొట్కూరు,సెప్టెంబరు: 29 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అధికారం చేపట్టినప్పటి నుండి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని నందికొట్కూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య తెలిపారు. సోమవారం నందికొట్కూరు మండల ంలోని మండలములోని అల్లూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కొత్త రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ నూతనంగా ప్రజల కు ఉపయోగపడే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులను విడుదల చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్డుల ఫలితంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని ఆయన తెలిపారు. వృద్ధులు వికలాంగులకు రేషన్ సరుకులను ప్రతినెల స్థానిక డీలర్లు వారి ఇళ్లకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ కార్డులను స్థానిక రేషన్ షాపులలోని పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది అన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ స్మార్ట్ రేషన్ కార్డ్ పొందాలని ఆయన పిలుపునిచ్చారు. మండల స్థాయి అధికారులు రేషన్ కార్డుల పంపిణీ పై అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న నాగలక్ష్మి య్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి,యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మరియు మండల టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,స్థానిక రేషన్ షాప్ డీలర్లు, గ్రామ స్థాయి టిడిపి నాయకులు,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ చల్లా దామోదర్ రెడ్డి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ



**నేటి సాక్షి భూమయ్య, మెదక్ :** జిల్లా కొల్చారం మండలం తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా సద్దుల బతుకమ్మను కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ , వరిగుంతం , కోనాపూర్, మాదాపూర్, దుంపలకుంట, ఏనుగండ్ల వివిధ గ్రామాలలో మహిళలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు ఇంటింటి వద్ద సాంప్రదాయబద్ధంగా సిద్ధం చేసి, మైదానాలు, దేవాలయాల వద్ద సమిష్టిగా ఆరాధించి నిమజ్జనం చేశారు.బతుకమ్మ చుట్టూ వలయం కట్టుకుని మహిళలు సంప్రదాయ గీతాలను ఆలపిస్తూ, తాళ్లకు తాళ్లు వేసి నృత్యాలు చేస్తూ పండుగ ఆనందాన్ని రెట్టింపు చేశారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.

### సద్దుల బతుకమ్మ ప్రత్యేకత...

సద్దుల బతుకమ్మలో అన్నం, ఆకుకూరలు, పప్పులు, పూలతో కూడిన నైవేద్యం ప్రత్యేకంగా సమర్పిస్తారు. ఇది భక్తిని మాత్రమే కాక, ప్రకృతిని స్మరించుకునే పండుగగా, కుటుంబాల ఐక్యతను ప్రతిబింబించే పండుగగా నిలుస్తుంది. మహిళలు పల్లె వంటకాలతో కూడిన నైవేద్యాన్ని సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు.

### గ్రామాల్లో పండుగ ఉత్సాహం...

పల్లెలో ప్రతి ఇంటిలో మహిళలు తెల్లవారుజామునే లేచి పూలు ఏరుకుని, బతుకమ్మను సిద్ధం చేశారు. గ్రామంలోని చెరువులు, గంగమ్మ గుంటలు, దేవాలయాల వద్ద బతుకమ్మలతో కూడిన శోభ అలరించింది. చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది.


### మహిళల అభిప్రాయాలు...

ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ – "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆత్మ. సద్దుల బతుకమ్మలో అన్నం, ఆకుకూరలతో నైవేద్యం సమర్పించడం అంటే ప్రకృతి సంపదకు కృతజ్ఞతలు తెలిపే సంప్రదాయం. ఇది భక్తి, ఆనందం, ఐక్యతకు ప్రతీక" అని అన్నారు.

### సాంప్రదాయం-సంస్కృతి కలయిక..

సద్దుల బతుకమ్మ వేడుకలు పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా అంగరంగ వైభవంగా జరుపుకుంటారు . పూల రంగులు, పాటల సవ్వడి, నృత్యాల సందడి, అమ్మవారి ఆరాధనతో తెలంగాణ సాంస్కృతిక వైభవం ప్రతిఫలించింది. ఈ బతుకమ్మ సంబరాలలో కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, చిన్న ఘనపూర్ మాజీ సర్పంచ్ ఇందిరా ప్రియదర్శిని సందీప్, యువ నాయకుడు బైకరి శ్రీకాంత్, అన్ని గ్రామాల మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు గ్రామ పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు.

# 50 స్వయం సహాయక సంఘాలకు రుణం



- చెక్కు ను మహిళలకు అందజేస్తున్న బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండేందుకు ఎప్పుడూ ముందు ఉంటుంది అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో మెప్మా వారి ఆధ్వర్యంలో పియం స్వానిధి 2.%ూ% లో భాగంగా వీధి విక్రయ దారుల లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పాల్గొని 50 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ నుండి రూ. 7,27,00,000/- (ఏడు కోట్ల 27 లక్షల రూపాయలు) , 100 మంది వీధి విక్రయ దారులకు పి.యం స్వానిధి పథకం క్రింద రూ. 50,00,000/ 50 లక్షల రూపాయలు రుణముల చెక్కులను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించాలని సంకల్పంతోనే ఒక్కరికి 10వేలు రూపాయలు రుణం అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, సి.యం.యం నర్ర సుబ్రహ్మణ్యం, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రెయ, బ్యాంకుల మేనేజర్లు , మెప్మా ఆర్పీలు డ్వాక్రా సంఘం మహిళలు,వీధి విక్రయ దారులు,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి గరుడ వాహన సేవ



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** దసరా శరన్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి వారికి సోమవారం రాత్రి గరుడ వాహన సేవనిర్వహించారు.స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి గరుడ వాహన పైన స్వామివారు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వద్దిపర్తి సంతోష్ చార్యులు, మాజీ డైరెక్టర్ మల్లేశం, అనే సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు 'సద్దుల బతుకమ్మ' శుభాకాంక్షలు

**అల్లిపురపు వెంకటలక్ష్మి సేవా సమితి**



**నేటి సాక్షి మహబూబాబా ద్ (బి. ఆర్. నాయక్) సెప్టెంబర్ 29 :**నరసింహుల పేట మండలంలో పెద్ద నాగారం స్టేజి గ్రామంలో అల్లిపురపు వెంకటలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో బతకమ్మ మొదటి బహుమతి రేఖ ఉష వైఫ్ ఆఫ్ ఉమేష్ రెండో బహుమతి అల్లిపురపు సంధ్య రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో అల్లిపురపు ఉమ్మడి కుటుంబ సభ్యులు బహుమతులు ఇవ్వడం జరిగింది. పండుగ బతుకమ్మ ఆఖరి రోజైన 'సద్దుల బతుకమ్మ' సందర్భంగా లి అల్లిపురపు అనివేలు లి పెద్ద నాగారం స్టేజి గ్రామం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పచ్చని పంట పొలాల పక్కన ప్రకృతితో మమేకమై, తొమ్మిది రోజుల పాటు సాగిన ఆడబిడ్డల ఆటా పాటలతో, పల్లెలు పట్టణాలు ప్రత్యేక సాంస్కృతిక వాతావరణాన్ని సంతరించుకున్నాయని అన్నారు. విజయాలనందించే విజయ దశమిని స్వాగతిస్తూ ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారని తెలిపారు. తీరొక్క పూలతో తీరైనా రీతిలో అందంగా పేర్చే బతుకమ్మ మన జీవితంలో అనేక ఆనందాలకు ప్రతీకగా అభివర్ణించారు. ఈ సద్దుల బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల జీవితాల్లో ఆనందాలను తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు. అల్లిపురపు అలివేలు అల్లిపురపు సంధ్య, సునీత, శారద మరియు ఆడబిడ్డలు పాల్గొన్నారు

# మహిళలకు చీరలు పంపిణీ



**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 29 :** బతుకమ్మ పండుగ సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో, నబీనగర్ లో తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి మల్లేశం చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. జగదేవపూర్ లో 250 మంది మహిళలకు సొంత ఖర్చులతో చీరలు కొనుగోలు చేసి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవ పండుగ అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలకు చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో బీరప్ప హరిబాబు రమేష్ లక్ష్మణ్ నరేష్ సాయిలు పోచయ్య పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

16 మంగళవారం 30 సెప్టెంబర్2025


## బతుకమ్మ సంబరాలు

**శంకర్పల్లి మున్సిపల్ లో శ్రీరామ్ నగర్ కాలనీ లో**



**నేటి సాక్షి ప్రతినిధి( సుధాకర్ గౌడ్ ముదేలి ) శంకర్పల్లి న్యూస్:** శంకర్పల్లి మండలం సెప్టెంబర్ 29 తెలంగాణ మహిళల పండుగలో ఒకటైన బతుకమ్మ సంబరాలు ఒకటి మహిళలందరూ కలిసి జరుపుకునే పండుగ ఆటపాటలతో సంబరాలు చేసుకునే పండగ ఉందంటే బతుకమ్మ పండుగను అని చెప్పుకుంటారు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాల పాటలతో ఆటలతో సంబరాలు చేసుకున్నారు కాలనీవాసులు అందరు ఒకటై పాటలతో సందడి చేశారు ఈ కార్యక్రమంలో భారీగా కాలనీవాసులు పాల్గొన్నారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ



**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 29 :** మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఉదయమే పిల్లలు, పెద్దలు, మహిళలు పొలం బాట పట్టి తీరొక్క పువ్వులను తీసుకువచ్చారు. అనంతరం పూలతో బతుకమ్మను పేర్చి గ్రామ ప్రధాన వీధుల్లో బతుకమ్మలను ఒకచోట పెట్టారు. మహిళలు కొత్త దుస్తులు ధరించి బతుకమ్మ ఆటలో మునిగితేలారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో. అంటూ పాటలు ఆటలాడారు. అనంతరం రాత్రి గ్రామ చెరువులోని బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## సోమశేఖర్ మాదిగ ని పరామర్శించిన పద్మశ్రీ మంద కృష్ణ



**నేటి సాక్షి ఉప్పల్, సెప్టెంబర్ 29 :** గత కొన్ని రోజులుగా సైనస్ తో బాధపడుతూ కోఠి ఈఎన్ టి హాస్పిటల్లో శస్త్ర చికిత్స చేయించుకున్న ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు డా.చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాస్పటల్లో పరామర్శించడం జరిగింది. వారితోపాటు జాతీయ నాయకులు మేడ్చల్ జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జాతీయ నాయకుడు కేశపాగ రామచందర్ మాదిగ, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి కొరపాక అంజి మాదిగ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సరస్వతి దేవి అలంకరణ లో దుర్గా దేవి



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరేళ్ళ బాపు ) :** జగిత్యాల (సెప్టెంబర్ 29):ఈ రోజు జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో మహా సరస్వతి దేవి అలంకరణలో దుర్గ దేవి 8 వ రోజు సోమవారం అమ్మవారు దర్శనం ఇచ్చారు. విద్యార్థుల చే సరస్వతి పూజ మరియు సప్తశతి పారాయణము మంత్ర పుష్పంము నవగ్రహ కళాశాలకు మతాలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నప్రసాదము పంపిణీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి సభ్యులు భక్తులు, భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

# కంభం మోహన్ గౌడ్ కు శుభాకాంక్షలు

- **తెలుగుదేశం పార్టీ పాములపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా వేంపెంట గ్రామ కంభం మోహన్ గౌడ్ఎంపిక:- జి.రవీంద్రారెడ్డి(మండల కన్వీనర్)**



**నేటి సాక్షి 28 :పాములపాడు సెప్టెంబర్ :** నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంఛార్జి–మాండ్ర. శివానంద రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకట రెడ్డి ల ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పాములపాడు మండల బిసి సెల్ అధ్యక్షుడిగా వేంపెంట గ్రామానికి చెందిన కంభం. మోహన్ గౌడ్ ను నియమించడం జరిగిందని మండల కన్వీనర్–జి.రవీంద్రా రెడ్డి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వేంపెంట గ్రామ ప్రజలు, అభిమానులు పాములపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన కంభం.మోహన్ గౌడ్ శు భాకాంక్షలు తెలియజేసి, అభినందించారు. మొదటినుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి చేసినందుకు నాకు ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త. జయసూర్య, నందికొట్కూరు నియోజవర్గం ఇంచార్జ్ గౌరు. వెంకట్ రెడ్డి లకు పాములపాడు మండల నూతన బీసీ సెల్ అధ్యక్షుడు–కంభం. మోహన్ గౌడ్ ప్రతి ఒక్క జిల్లా, నియోజవర్గ, మండల నాయకులకు, వేంపెంట గ్రామ నాయకులు సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్– వై.మాణిక్యమ్మ, ఆదిరెడ్డి, గంటా. రమేష్, లేనిన్ బాబు, బాలస్వామి, ధర్మావరం, మల్లేష్, అప్పారాల, చంద్రశేఖర్ గౌడ్, శంకరాములు నాయక్, గంటా. మధు సుధాకర్, నెమలి రమణారెడ్డి, తదితర నాయకులకు, గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వాళ్ళందరూ కూడా మళ్లీ బిసి సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు.

# ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విస్తరణ అధికారి అవార్డు అందుకున్న డిపిఎం



**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) తిరుపతి :** ఏరువాక ఫౌండేషన్ వారు నిర్వహించిన ఏరువాక కిసాన్ మహోత్సవం -2025 కార్యక్రమం గుంటూరులోని కేఎల్ యూనివర్సిటీలో సెప్టెంబర్ 26, 27 తేదీలలో రెండు రోజుల పాటు ఎగ్జిబిషన్, చర్చావేదిక & సెమినార్ల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంధ రంగాల విభాగాల్లో ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని ప్రోత్సహించేందుకు ఏరువాక ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం వ్యవసాయ వార్షిక అవార్డులను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వివిధ అంశాలపై ప్రతిభలను ప్రోత్సహించే విధంగా అవార్డులు అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఏరువాక ఫౌండేషన్ వారు చేపడుతున్నటువంటి కార్యక్రమాలను వారు నిర్వహిస్తున్న మంచి కార్యక్రమాలను ఆయన వివరించారు. ఫౌండేషన్ వారు ప్రతిభావంతులైన సెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేసి నిష్పక్షపాతంగా అవార్డులను ప్రకటిస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగానే 2024 వ్యవసాయ వార్షిక వార్డులు ఆంధ్రప్రదేశ్ విభాగంలో కొంతమందిని ఎంపిక చేసి ప్రకటించడం జరిగింది. ఏ గ్రేడ్ మోడల్స్ రైతులను పాటించే విధంగా చేస్తూ రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించే విధంగా జిల్లాను ముందంజలో నడిపిస్తునందున తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్టు మేనేజర్ ఎ.షణ్ముగం కి ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విస్తరణ అధికారి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఏరువాక ఫౌండేషన్ కిసాన్ మహోత్సవం 2025 కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు , ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ అగ్రిమిషన్ శ్రీనివాస్ రెడ్డి, జి డి సి ఎం ఎస్ ఛైర్మెన్ హరిబాబు పెద్దల చేతులమీదుగా ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విస్తరణ అధికారి అవార్డును ఎ షణ్ముగం అందుకున్నారు. పలువురు వ్యవసాయ అధికారు డీపీఎంను అభినందించారు.

# ఈవీఎం గోడౌన్ వద్ద నిరంతర పటిష్ట భద్రత

## ఈవీఎం గోడౌన్ వద్ద నిరంతర పటిష్ట భద్రత



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**రేణిగుంట, సెప్టెంబర్ 29 : జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24%ఇ%7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, సి డబ్ల్యూ సి గోదామును సోమవారం రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియు ఎస్డిసి సుధారాణి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ప్రసాద్, రేణిగుంట తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి రూరల్ ఎంపిపి మూలం చంద్రమోహన్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ లు ప్రకటనతో ఆశావహులు ఖుషి

- **ఎన్నికల్లో పోటీకి సై**
- **కొంతమంది ఆశావహులకు కలిసి రాని రిజర్వేషన్**
- **జగదేవపూర్ ఎంపిపి, జెడ్పిటిసికి ఫుల్ డిమాండ్**
- **ప్రచారం ప్రారంభించిన ఆశావహులు**

**నేటిసాక్షి : జగదేవపూర్ సెప్టెంబర్ 29 :** స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రకటనతో ఆశావహులు పోటికి సరి అంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ఎన్నికల రాజకీయ వేడి ప్రారంభమైంది. జగదేవపూర్ మండలంలో మొత్తం 25 గ్రామపంచాయతీలు ఉండగా 10 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. జగదేవపూర్ మండలంలో ఎంపీపీ రిజర్వేషన్ బీసీ మహిళ, జెడ్పిటిసి రిజర్వేషన్ బిసి మహిళ రావడం జరిగింది. 25 పంచాయతీలకు రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి జనరల్ మహిళ ఐదు స్థానాలు ఐదు జనరల్ స్థానాలు కేటాయించారు అలాగే బీసీ మహిళ ఐదు స్థానాలు జనరల్ ఆరు స్థానాలు కేటాయించారు ఎస్సి మహిళ రెండు స్థానాలు జనరల్ రెండు స్థానాలు కేటాయించారు ఎంపీటీసీ స్థానాలు బిసి మహిళ రెండు బీసీ జనరల్ రెండు జనరల్ మహిళ రెండు జనరల్ రెండు ఎస్సీ మహిళ ఒకటి ఎస్సీ జనరల్ ఒకటి కేటాయించారు రిజర్వేషన్ ఖరారు కావడంతో గ్రామాల్లో ఆశావాహులు పోటీకి సిద్ధమవుతున్నారు. జెడ్పిటిసికి ఆశావహులు విరే.. జగదేవపూర్ మండల జెడ్పిటిసి స్థానానికి ప్రధాన పార్టీల నుంచి ఆశావహులు టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. కాంగ్రెస్ నుండి అంతగా ఆశావహులు లేకపోవడంతో ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ మల్లేశం తన భార్య భారతిని జెడ్పిటిసి అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. పార్టీ అదిష్టానం నిర్ణయం మేరకు బరిలోకి దిగనున్నారు. ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎంపిపి బరిలో..!జగదేవపూర్ఎంపిపి స్థానం బిసి మహిళకు కేటాయించారు. దీంతో ప్రధాన పార్టీలో ఆశావహులు ఎంపిపి స్థానంపై దృష్టి సారించారు. మండల కేంద్రమైన జగదేవపూర్ రెండు ఎంపిటిసి స్థానాలు బిసి మహిళ రిజర్వేషన్ కేటాయించారు. దీంతో జగదేవపూర్ ఎంపిటిసి స్థానాలకు పోటీ పెరిగింది. కాంగ్రెస్ నుండి జగదేవపూర్ కు చెందిన రాజుతో పాటు మరో ఇద్దరు పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ నుండి పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిపి బాలేశంగౌడ్, సడాల కరుణాకర్, మహేష్ పోటిలో ఉన్నట్లు తెలుస్తుంది. కాగా అలిరాజ్ పేట జనరల్ స్థానం నుండి బిసి అభ్యర్థిగా ఎల్లెష్, మునిగడప జనరల్ ఉండగా అక్కడ నుండి బిసి అభ్యర్థిగా కిరణ్ గౌడ్, గొల్లపల్లి జనరల్ మహిళ స్థానం ఉండగా అక్కడ నుండి బిసి మహిళ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. రెండు పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి ఎక్కువ మంది ఆశిస్తున్నారు. బిజెపి నుండి కందుల బాల్ రాజు, లింగారెడ్డిపల్లికి చెందిన గణేష్ మరో ఇద్దరు ఆశిస్తున్నట్లు తెలుస్తుంది.

### నిరాశ మిగిల్చిన రిజర్వేషన్ లు..!

జగదేవపూర్ మండలంలో రిజర్వేషన్లు కొంతమందికి నిరాశ కలిగించాయి. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేద్దామని అనుకున్న నేతలు ప్రస్తుతం రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో నిరాశకు గురవుతున్నారు ముఖ్యంగా ప్రధాన పార్టీలో పేరుగాంచిన బడా నేతలకు రిజర్వేషన్ కలిసి రాలేదని చెప్పొచ్చు. ప్రస్తుతం వారు వారి పార్టీ తరఫున గెలుపు గుర్రాల కోసం వెతుకులాడుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఒకే సామాజిక వర్గం ఉన్నప్పటికీ ఆ స్థానాలు జనరల్ కేటాయించడంతో మిగతా గ్రామాల్లో రిజర్వేషన్ కలిసి రాలేదని చెప్పుకుంటున్నారు.